WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల
సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 211 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 27 జూలై 2025 | వెల : 2-00



WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల
సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705


మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 211 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 27 జూలై 2025 | వెల : 2-00




## నాడు స్పీకర్ చేతిలో చివాట్లు తిన్నా

- సోమనాథ్ ఛటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఆయనను తొలిసారి కలిసినప్పుడు ధూమపానం చేసే ఎంపీల కోసం స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరా
- ఆ అలవాటు లేని వారికి ఇబ్బంది కలగదని ఆయనను అభ్యర్థించా
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



## హిరాకుద్ జలాశయానికి వరదపోటు

- ఈ జలాశయం గరిష్ట నీటి మట్టం పరిమితి 630 అడుగులు కాగా ప్రస్తుతం 609.39 అడుగులు
- జలాశయం లోనికి ప్రతి సెకన్‌కు 2.51 లక్షల క్యూసెక్కులు
- సెకనుకు 2.75 లక్షల క్యూసెక్కులు వరద నీరు విడుదల



## ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ ప్రమాదం

- 20 వాహనాలు ఢీ
- ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా సుమారు 16 మంది గాయాలు
- ఎక్స్‌ప్రెస్‌వే పలు గంటలపాటు వాహనాలు
- 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

# పెట్టుబడుల సాధనే లక్ష్యం




- బ్రాండ్ ఏపీ ప్రచారంపైనా దృష్టి
- సింగపూర్‌లో సీఎం చంద్రబాబు బిజీ షెడ్యూల్
- 5 రోజులు.. 29 కార్యక్రమాలు మంత్రులు,
- పారిశ్రామికవర్గాలతో చర్చలు
- ఆ దేశాధ్యక్షుడితోనూ సమావేశం
- నేడు తెలుగు డయాస్పోరా భేటీకి హాజరు
- విదేశాల్లో ఏపీ యువతకు ఉద్యోగాలపై చర్చ
- పీ4లో భాగస్వామ్యం కావాలని పిలుపు

**స్వర్ణసాగరం అమరావతి**

పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటన సాగనుంది. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ప్రమోషన్ కూడా అందులో భాగం కానుంది. శనివారం రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన చంద్రబాబు నేతృత్వంలోని బృందం ఆదివారం ఉదయం సింగపూర్‌కు చేరుకున్నదే తడవుగా బిజీబిజీగా గడపనుంది. ఐదు రోజుల పర్యటనలో భాగంగా చంద్రబాబు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సంస్థల ప్రతినిధులుతో భేటీ అవుతారు. ఈ పర్యటనలో సీఎం మొత్తం 29 కార్యక్రమాల్లో పాల్గొంటారు. అందులో 6 ప్రభుత్వ భేటీలు, 14 వన్ టు వన్ సమావేశాలు, 4 సందర్శనలు, మూడు రౌండ్ టేబుల్ సమావేశాలు, ఒక డయాస్పోరా సమావేశం, ఒక రోడ్‌షో కార్యక్రమం ఉన్నాయి. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ఐటీ, పరిశ్రమలు, అర్బన్ డెవలప్‌మెంట్, క్రీడలు, నౌకాశ్రయాలు, ఫిన్‌టెక్ రంగాల్లో అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలపై పారిశ్రామికవేత్తలతో సీఎం చర్చలు జరపనున్నారు. ఈ పర్యటనతో అంతర్జాతీయ పెట్టుబడుల రాకకు గేట్‌వేగా ఏపీ మారనుంది. క్రీడారంగం అభివృద్ధితోపాటు పోర్టు ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ముందడుగుగా నిలవనుంది.

**తొలి రోజు నుంచే బిజీ.. బిజీ..**

సింగపూర్ చాంఘీ విమానాశ్రయం నుంచి హోటల్ కు చేరుకున్న వెంటనే చంద్రబాబు షెడ్యూల్ మొదలవుతుంది. తొలుత సింగపూర్‌లోని భారత్ హైకమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అవుతారు. ఉదయం 11.30కు నిర్మాణ రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన సింగపూర్‌కు చెందిన కన్సెల్టెన్సీ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ తన్‌శ్రీ డాటో నాథన్‌ను కలిసి మాట్లాడతారు. ప్రపంచస్థాయి స్ట్రక్చరల్ స్టీల్ అండ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీగా ఎవర్‌సెండాయ్‌కి గుర్తింపు ఉంది.



# ఉచిత బస్సులో రాష్ట్రమంతా తిరగొచ్చు

- ప్రత్యేకంగా ఐదు రకాల బస్సులు
- ఆటోడ్రైవర్లకు ప్రత్యేక పథకం.. త్వరలో వివరాలు
- మంత్రి లోకేశ్ చొరవతోనే: మంత్రి అచ్చెనాయుడు

**అన్నవరం**

మహిళలు రాష్ట్రమంతటా ప్రయాణించేలా ఉచిత బస్సు పథకానికి రూపకల్పన జరుగుతోందని మంత్రి అచ్చెనాయుడు వెల్లడించారు. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అమలవుతుందని గుర్తుచేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం - మిగతా3లో

# లొంగిపోయిన అగ్ర మావోయిస్టులు

- ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
- ఇటీవల ప్రజల్లో బాగా చైతన్యం వచ్చింది
- పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు జాయింట్ ఆపరేషన్‌లు చేస్తున్నాయి
- ఏపీ పోలీసులు ఫీల్డ్ లెవల్లో బాగా పని చేసి మంచి ఫలితాలు చూపించారు
- వయలెన్స్ పోతేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమవుతుంది
- గతంలో లొంగిపోయిన మావోయిస్టులకి కూడా నేడు రివార్డులు అందజేస్తున్నాం
- మావోయిస్టులు పునరాలోచన చేయాలి

**స్వర్ణసాగరం విజయవాడ**

ఇద్దరు మావోయిస్టు అగ్ర దంపతులు శనివారం సరెండర్ అయ్యారు. మావోయిస్ట్ పార్టీలో సుమారు 34 సంవత్సరాలకు పైగా పనిచేసిన సీనియర్ మావోయిస్టులు జోరిగె నాగరాజు అలియాస్ కమలేశ్, ఆయన భార్య మేడక జ్యోతీశ్వరి అలియాస్ అరుణ ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. - మిగతా3లో






# సైనికులకు న్యాయ సేవ

- 'దేశానికి రక్షణ కల్పించండి..
- మీ సమస్యలతో మేం పోరాడుతాం'
- నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్
- 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' ప్రారంభం

# ప్రమాదంలో రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం

- మరింతగా దిగజారిన ఏపీ ఆర్థిక స్థితి..
- వైఎస్ జగన్ ఆందోళన
- ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్
- ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది
- మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది
- ఏపీలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు



**స్వర్ణసాగరం తాడేపల్లి**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని గణాంకాలతో సహా పేర్కొన్నారాయన. కాగ్ విడుదల చేసిన మంత్లీ కీ ఇండికేటర్ ప్రకారం.. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. ఆ నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులు (పన్నులు, - మిగతా3లో



# రాబోయే రెండు రోజులు ఏపీలో వర్షాలే.. వర్షాలు

- పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం
- ఉత్తరకోస్తా తీరం వెంట బలమైన ఈదురు గాలులు
- ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి
- మత్స్యకారులు వేటకు వెళ్లకూడదు
- విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారుల వెల్లడి

# వందనం... అయోమయం

- తల్లికి వందనం పథకం అనేక మందికి అందలేదు.
- అనేక కారణాలతో పథకం వారికి అందకపోవడంతో గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు.
- అన్ని అర్హతలున్నా తమకు పథకం నగదుఅందలేదని తల్లిదండ్రులు ఆందోళన
- సాంకేతిక కారణాలను చూపి వారికి నగదు జమ చేయలేదు
- దీంతో రాష్ట్ర వ్యాప్తగా తల్లికి వందనం కోసం తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు



**స్వర్ణసాగరం విజయవాడ**

తల్లికి వందనం పథకం అనేక మందికి అందలేదు. అనేక కారణాలతో పథకం వారికి అందకపోవడంతో గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తల్లికి వందనం పథకం కింద ఏడాదికి పదమూడు వేల రూపాయలు ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం ఇస్తున్న నేపథ్యంలో అన్ని అర్హతలున్నా తమకు పథకం నగదుఅందలేదని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సాంకేతిక కారణాలను చూపి వారికి నగదు జమ చేయలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తగా తల్లికి వందనం కోసం తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/1906



## యూనిఫామ్ వేసుకోలేదని దళిత విద్యార్థినీలను 100 గుంజీలు తీయించిన పీఈటీ సుభాన్

# అస్వస్థతకు గురై స్పృహ తప్పి పడిపోయిన విద్యార్థినులు

**కోట స్వర్ణసాగరం జులై 26**

కోట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్సీ బాలికల వసతి గృహ విద్యార్థినులు శనివారం యూనిఫామ్ వేసుకోలేదని పీఈటీ సుభాన్ వంద గుంజీలు తీయించడంతో విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. సాయంత్రం వసతిగృహానికి చేరి కొంతమంది విద్యార్థినులు స్పృహతప్పి పడిపోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో కోట ఎస్ఐ పవన్ కుమార్, ఎంఈఓ మస్తానయ్య, తెలుగుదేశంపార్టీ నాయకులు,దళిత సంఘనాయకులు వసతిగృహానికి చేరుకొని వివరాలు సేకరించారు. సుమారు 60 మంది విద్యార్థినులు కాళ్లనొప్పులతో విల విల లాడారు. యూనిఫాం వేసుకోకపోవడంతో తమ చేత గుంజీలు పెట్టించారని విద్యార్థినులు తెలియజేసారు.కులం పేరు అడిగి మరీ కొట్టారని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సంఘటనపై దళితసంఘాలు, ప్రజాప్రతినిధులు తీవ్రంగా





ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థినులను పరామర్శించి వివరాలు ఆరా తీసారు.కులం పేరు అడిగి మరీ కొట్టడాన్ని, గుంజీలు తీయించడాన్ని ఖండించారు. పీఈటీ సుభాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వమే వైట్ యూనిఫామ్ ఇవ్వలేదని వైట్ యూనిఫామ్ లేకుంటే యూనిఫామ్ ఎలా వేసుకెళ తారని ప్రశ్నించారు.వసతి గృహం వద్ద ఆందోళన చేపట్టారు. ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పీఈటీ సుభాన్ ను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేసారు. సంఘటన వివరాలు తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు వసతి గృహ సంక్షేమ అధికారిని తెలిపారు.అస్వస్థతకు గురైన విద్యార్థినులను 108 అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న గూడూరు డీఎస్పీ వాకాడు సర్కిల్ సిఐ,కోట ఎస్.ఐ ఆసుపత్రికి చేరుకొని వివరాలు సేకరించారు.

# సరికొత్త మైలురాయిని చేరనున్న ఇస్రో..

# 30న నాసాతో కలిసి తొలిసారిగా నిసార్ మిషన్!

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో త్వరలో సరికొత్త మైలురాయిని చేరుకోనున్నది. నాసాకు చెందిన నిసార్ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపనున్నది. ఈ నెల 30న ఈ ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగించనున్నది. ఈ విషయాన్ని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ సైతం ధ్రువీకించారు. ఈ నెల 30న నిసార్ మిషన్‌ను ప్రయోగించనున్నట్లు తెలిపారు. జులై 30న సాయంత్రం 5.40 గంటలకు ఏపీలోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నిసార్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నట్లు నాసా తెలిపింది. ఈ మిషన్ బడ్జెట్ దాదాపు రూ.12,500 కోట్లు. భారత్‌కు చెందిన ఇస్రో, అమెరికాకు చెందిన నాసా సంస్థలు సంయుక్తంగా మిషన్‌ను చేపడుతున్నది. ప్రయోగం నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**కీలకం కానున్న ఉపగ్రహం..**

అత్యాధునిక టెక్నాలజీతో ఈ శాటిలైట్‌ను రూపొందించారు. దాంతో ప్రయోజనాలు సైతం అదేస్థాయిలో ఉంటాయని ఇస్రో వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రకృతి విపత్తుల నిర్వహణ, భూ వాతావరణంలో మార్పులపై అధ్యయనం, సముద్రాలపై అధ్యయనం చేయడంతో పాటు రక్షణ వ్యవహారాల్లోనూ ఈ ఉపగ్రహం కీలకం కాబోతున్నది. రెండుదేశాలు సంయుక్తంగా కలిసి రూపొందించిన శాటిలైట్‌కు నిసార్‌గా నామకరణం చేశారు. నాసా, ఇస్రో పేర్లు వచ్చేలా ఈ పేరు పెట్టారు. ఈ శాటిలైట్‌ను ఇస్రోకు చెందిన జీఎస్ఎల్‌వీ రాకెట్ (%+ూూం-ఫీ%18) మోసుకువెళ్లనున్నది. ఉపగ్రహాన్ని భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులో 98.40 డిగ్రీల కోణంలో కక్ష్యలో ప్రవేశపెడుతారు. తొలిసారిగా ఈ శాటిలైట్‌ను సార్ అనే టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇందులో రెండురకాల రాడాలు ఉంటాయి. నాసా ఎల్ బ్యాండ్, ఇస్రో ఎస్-బ్యాండ్ రాడార్లు ఉంటాయి. ఇవి దట్టమైన అడవుల్లో సైతం సమాచారాన్ని సేకరిస్తాయి. భూమి పొరల్లో కదలికలతో పాటు భూమిపై తేమశాతాన్ని కచ్చితత్వంతో అంచనా వేస్తుంది. అలాగే, ఉపరితల నీటి వనరుల మ్యాపింగ్, విపత్తు నిర్వహణతో పాటు అనేక కీలకమైన రంగాల్లో సేవలు అందిస్తుందని ఇస్రో తెలిపింది.




భూకంపాలు, మంచు పలకలల్లో మార్పులతో భూమిలో స్వల్ప పగుళ్లను ఈ ఉపగ్రహం గుర్తిస్తుంది.

**త్వరలో బ్లూబర్డ్-2 మిషన్..**

ఎస్ బ్యాండ్ పేలోడ్‌ను ఇస్రో అహ్మదాబాద్‌లోని ల్యాబ్‌లో అభివృద్ధి చేసింది. ఎల్ బ్యాండ్ పేలోడ్‌ను నాసాకు చెందిన జేపీఎల్ అభివృద్ధి చేసింది. రెండింటిని విలీనం చేస్తూ నిసార్ ఉపగ్రహంలో ఉపయోగిస్తున్నారు. ఈ సాంకేతికత, రాడార్ వ్యవస్థ సహాయంతో ఖచ్చితత్వంతో ఫొటోలు తీయొచ్చు. భూమి ఉపరితం హై రిజల్యూషన్ చిత్రాలు ప్రతిరోజు 12 తీస్తుంది. రెండురాడార్లు మెష్ రిఫ్లెక్టర్ యాంటెన్నా ద్వారా డేటాను సేకరిస్తాయి. ఉపగ్రహం 242 కిలోమీటర్ల వెడల్పు, అధిక స్పేషియల్ రిజల్యూషన్‌తో భూమిని పరిశీలిస్తుంది. ఈ రెండూ భూమిపై పెరుగుతున్న, తగ్గుతున్న చెట్లు, మొక్కల సంఖ్యను గమనిస్తాయని ఇస్రో తెలిపింది. ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ త్వరలోనే మున్ముందు పెద్ద మిషన్లు చేపట్టనున్నట్లు తెలిపారు. బ్లూబర్డ్ 2 మిషన్ అనే వాణిజ్య ప్రయోగం చేపట్టబోతున్నట్లు తెలిపారు. తొలిసారిగా పీఎల్ఎల్వీ ఎల్-1ని ప్రయోగించబోతున్నట్లు చెప్పారు. దీన్ని ప్రైవేటు పరిశ్రమలు అభివృద్ధి చేస్తున్నాయన్నారు. మోదీ మార్గదర్శకత్వంలో గగన్‌యాన్ మిషన్‌పై పని చేస్తున్నామని.. ఈ ఏడాది జీ-1 రాకెట్‌ను ప్రయోగిఇంచనున్నట్లు తెలిపారు. చంద్రుడిపై మానవయాత్ర గురించి స్పందిస్తూ ప్రధానమంత్రి ఈ ప్రాజెక్టును అధ్యయనం చేయాలని కోరారన్నారు. 2040 నాటికి చంద్రుడిపైకి ఆస్ట్రోనాట్స్‌ను దింపి.. తిరిగి సురక్షితంగా తీసుకురావాలని చెప్పారన్నారు. ఈ విషయంలో పని చేస్తున్నామన్నారు.

# ఎమ్మెల్యే గారూ.. క్షేత్రస్థాయిలో వాస్తవాలను గ్రహించండి

**స్వప్రయోజనాలకోసం నిజాలు దాచిపెడుతున్నారు**
**తప్పుడు సమాచారంతో మిమ్మల్ని**
**పక్కదారిపట్టిస్తున్నారు**
**ఎమ్మెల్యే పాశింకు కొడవలూరు భక్తవత్సల రెడ్డి విజ్ఞప్తి**

**స్వర్ణసాగరం వాకాడు**

ఎమ్మెల్యే గారూ.. 70 ఏళ్లకుపైబడిన స్వతంత్ర్యంలో గూడూరు నియోజకవర్గానికి 6 మంది దళితులకు ఎమ్మెల్యేగా అవకాశం వస్తే వారిలో 5 మంది స్థానికేతరులు కాగా, మీరొక్కరే స్థానికులు మీకు నియోజకవర్గంలోని అన్ని మండలాలపై పూర్తి అవగాహణ ఉంది. మీ చుట్టూ ఉన్న కొందరు స్వప్రయోజనాలకోసం మీకు తప్పుడు సమాచారం ఇచ్చి మిమ్మల్ని పక్కదారిపట్టిస్తున్నారని గ్రహించండి.. ముఖ్యంగా వాకాడు మండల కూటమి నేతలలో ఒకరు తన వ్యక్తిగత స్వార్ధ ప్రయోజనాల కోసం, రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం, వాస్తవాలను పక్కనపెట్టి ఆ వ్యక్తి అక్రమ సంపాదన పోగేసుకోవడం కోసం తనను అవినీతిపరుడుగా, దళిత ద్రోహిగా, నేర కార్యక్రమాలను ప్రోత్సహించే వాడిగా చిత్రీకరిస్తూ, మన మధ్య అంతరాయం కలిగిస్తున్నారని, ఎమ్మెల్యే వాస్తవాలను గ్రహించాలని గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కు వాకాడు మండల వైసీపీ నేత కొడవలూరు భక్తవత్సల రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక బాలకృష్ణారెడ్డి కళాక్షేత్రం నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు తమ పార్టీ పాలసీ ప్రకారం కూటమి ప్రభుత్వం పై సిద్ధాంతపరమైన విమర్శలు చేశాను తప్ప మండలంలో ఏ ఒక్క కూటమి నేతలను ఉద్దేశించి వ్యక్తిగత విమర్శలకు పాల్పడలేదన్నారు. కానీ తాము ఎప్పుడు పార్టీపరమైన విమర్శలు చేసినా కూటమి నేతలు తమపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ, వయస్సు, గౌరవం లేకుండా అర్థవిహీనంగా, నోటికి వచ్చినట్లు ఏక వచనంతో సంబోధిస్తూ, వెకిలి నవ్వులతో దిగజారుడు భాష మాట్లాడుతున్నారని ఇది ఎంతవరకు ఎమ్మెల్యే ప్రోత్సహిస్తారో ఆయనే ఆలోచించాలన్నారు. కూటమినేతలు చెప్పినదే వాస్తవంగా భావించకుండా, నియోజకవర్గంలోని గ్రామీణ స్థాయిలో ఏం జరుగుతుందో ఎమ్మెల్యే దృష్టి పెట్టాలన్నారు. అదేవిదంగా నాలుగు పార్టీలు మారి దిగజారుడు భాష మాట్లాడే వ్యక్తిని పక్కన కూర్చోబెట్టుకుని చప్పట్లు కొట్టే టిడిపి నేతలు వాకాడు మండలంలో అలాంటి భాషను కొనసాగించాలో లేదో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. సిద్ధాంతపరమైన విమర్శలు వదిలేసి పక్కన కూర్చోబెట్టుకుని మరీ వ్యక్తిగత విమర్శలు చేయిస్తూ తమ వ్యక్తిగత విలువలకు భంగం కలిగించేలా కూటమి నేతలు ప్రోత్సహించడం మంచి పద్ధతి కాదన్నారు. అందరూ ఒకే మండలానికి చెందిన వ్యక్తులమని మన మధ్య రాజకీయ విభేదం తప్ప, వ్యక్తిగత విభేదాలు లేవన్న సంగతిని గుర్తించాలన్నారు. తనపై అనేక విమర్శలు చేసిన వ్యక్తికి, తనకు సీక్రెట్ బ్యాలెట్ తో అదే కూటమినేతలతో ఓటింగ్ నిర్వహిస్తే ఎవరి వ్యక్తిత్వం ఏమిటన్నది తేలి పోతుందన్నారు. తాను అధికారంలో ఉంటే చొక్కాలు ఎగరేసి, అధికారం కోల్పోతే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఊరు విడిచి వెళ్లే వ్యక్తిని కాదన్నారు. ఐదేళ్లకి ఒకసారి పార్టీ మారే వ్యక్తి ఇప్పుడు తనను అడ్డుపెట్టుకొని రామ్ కుమార్ రెడ్డిని ప్రసన్నం చేసుకునే దిశగా మాట్లాడుతున్నారని 2029 ఎన్నికల్లో మరోసారి పార్టీ మారి వైసీపీలోకి చేరి అవకాశం కోసమే రామ్ కుమార్ రెడ్డి పొగుడుతున్నారని బిజెపి నేత పురుషోత్తమ రెడ్డిని ఉద్దేశించి ఆయన విమర్శలు చేశారు.



**పురుషోత్తం రెడ్డి.. నీ లగ్జరీ జీవిత రహస్యమేమిటో చెప్పు : జడ్పిటిసి రామకృష్ణ**

కూటమిలో బిజెపి నేతగా కొనసాగుతున్న పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డి వందల ఎకరాలు కలిగిన భూస్వామి కాదని, ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా కాదని, ఎలాంటి బిజినెస్ లు లేకపోయినా తాను తిరిగే కార్లు, లగ్జరీ జీవన విధానం ఎలా సాధ్యమవుతుందో సీక్రెట్ ప్రజలకు చెప్పాలని వైసీపీ నేత వాకాడు జెడ్పిటిసి రౌతు రామకృష్ణ ఆరోపించారు. అధికారం అడ్డుపెట్టుకొని నలుగురు అనుచరులతో 400 మందిని శాసించాలన్నది అతని ఉద్దేశమన్నారు. నిత్యం తన పంచాయతీలో దళితుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, వివాదాలు సృష్టిస్తూ, కేసులు పెట్టిస్తూ, నేర చరిత్రను ప్రోత్సహిస్తున్నది నువ్వు కాదా అంటూ ప్రశ్నించారు. నిత్యం పంచాయతీలో అందరిని బెదిరిస్తూ అక్రమ సంపాదన సంపాదిస్తూ, వాగర్రు తూపిలిపాలెం రెవిన్యూ పరిధిలో 21 ఎకరాల ప్రభుత్వ భూమిని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తాసిల్దార్ల సంతకాలు కూడా ఫోర్జరీ చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్న ఘనత పురుషోత్తమ రెడ్డిది కాదా అని విమర్శించారు. మాటిస్తే అక్రమ కేసులని మాట్లాడుతున్న పురుషోత్తమ రెడ్డి గత ఐదు సంవత్సరాల తమ ప్రభుత్వం లో తాము ఎన్ని కేసులు పెట్టాం, ఇప్పుడు ఏడాది కాలంలో పురుషోత్తమ రెడ్డి ఎన్ని కేసులు పెట్టారో రికార్డు పరిశీలించాలన్నారు. నిత్యం తన పంచాయతీని వివాదాల్లోకి నెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ తమపై నిందల మోపే ప్రయత్నం చేయడం తగదని అలాంటి కార్యక్రమాలను పెంచి పోషించేది ఎవరన్న సంగతి ఆ పంచాయతీ ప్రజలను అడిగితే చెబుతారన్నారు. అదేవిధంగా పురుషోత్తమ రెడ్డి వాళమేడు పంచాయతీని ఓడిస్తామని సవాల్ విసిరాడని ఆ సవాళ్లు తాను స్వీకరించడమే కాక, జమీన్ కొత్తపాలెం పంచాయతీని గెలిపించి చూపించాలని ప్రతి సవాల్ విసిరారు.

## నాడు స్పీకర్ చేతిలో చివాట్లు తిన్నా




**దిల్లీ:** తాను రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్ల నాటి అనుభవాలను, ఓ సంఘటనను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గుర్తు చేసుకున్నారు. దిల్లీలో శనివారం నిర్వహించిన సంసద్ రత్న అవార్డుల కార్యక్రమంలో మాట్లాడుతూ.. గతంలో లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ తో తొలిసారి భేటీ అయినప్పుడు ఆయనను స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరానని, దానికి ఆయన చివాట్లు పెట్టినట్లు వెల్లడించారు. సోమనాథ్ ఛటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఆయనను తొలిసారి కలిసినప్పుడు ధూమపానం చేసే ఎంపీల కోసం స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరానని..దానివల్ల ఆ అలవాటు లేని వారికి ఇబ్బంది కలగదని ఆయనను అభ్యర్థించానని రిజిజు తెలిపారు. దీంతో ఆగ్రహించిన సోమనాథ్ స్పీకర్‌తో జరుగుతున్న మొదటి సమావేశంలో ఇటువంటి విషయాలు చర్చించడానికి వచ్చారా అని తనను తీవ్రంగా మందలించారన్నారు. నాటి నుంచి అత్యున్నత పదవుల్లో ఉన్న వారి దృష్టికి ఎటువంటి సమస్యలు తీసుకువెళ్లాలి, వారితో ఎలా మాట్లాడాలనే విషయాలను తెలుసుకున్నానని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు.

అదే విధంగా ప్రస్తుతం ప్రజలు ఎంపీల వద్దకు వచ్చి వారి వ్యక్తిగత ఫిర్యాదులు, మౌలిక సదుపాయాల కల్పన, చట్టపరమైన సమస్యలు వంటి విషయాలను పరిష్కరించాలని అడుగుతుంటారని అన్నారు. ఎంపీలను కలిసేటప్పుడు ప్రజలు ముఖ్యమైన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే రాజకీయ జీవితంలో ఉన్న వారికి ప్రత్యర్థి పార్టీల నాయకులు శత్రువులు కాదని అన్నారు. ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలందరినీ తాను సహోద్యోగులుగానే భావిస్తానని చెప్పారు.

# రాష్ట్రాభివృద్దే చంద్రబాబు ధ్యేయం

## - ఎమ్మెల్యే పాశిం సునీల్





**స్వర్ణసాగరం వాకాడు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కల్లూరు, ముట్టంబాక పంచాయతీలలో పర్యటించారు. ముందుగా ఎమ్మెల్యేకు స్థానిక టిడిపి నేత దువ్వూరు జనార్ధన్ రెడ్డి మేళతాళాలు, గజ మాలలు, బాణాసంచాలతో ఘన స్వాగతం పలికారు. మొదటగా ముట్టెంబాక పంచాయతీలో వాకాడు సొసైటీ చైర్మన్ ఉచ్చూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాల సమాచారంతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం దువ్వూరు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముట్టెంబాక నుంచి కల్లూరు కొత్తపాలెం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, హరీష్ నాయుడు, కుంచం దయాకర్, తీపలపూడి రమణయ్య, తిరుమూరు శ్రీనివాసరెడ్డి, పంట్రంగం అరుణ్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు

# పిఈటి సుభాన్ భాషాను సస్పెండ్ చేసి

# అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

# దామా విజయకుమార్ డిమాండ్

**వాకాడు / కోట స్వర్ణసాగరం :**



యూనిఫామ్ వేసుకోలేదన్న కారణంతో 60 మంది బాలికలను స్పృహ తప్పి పోయేలా గుంజిళ్లు తీయించడమే కాక, వారి కులం పేరు అడిగి మరి దళిత విద్యార్థినిలను విచక్షణ రహితంగా కొట్టిన కోట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల పి ఈ టి సుభాన్ భాషను విద్యాశాఖ అధికారులు వెంటనే సస్పెండ్ చేసి అతనిపై పోలీసులు ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భామ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన ఈ సంఘటనపై ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 60 మంది విద్యార్థినీలను మానవత్వం లేకుండా చిన్నపిల్లలని కూడా చూడకుండా చిత్రహితులకు గురి చేస్తున్నప్పటికీ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎక్కడ కళ్ళు మూసుకొని కూర్చున్నారని వంద గుంజిల్లు తీయలేక అస్వస్థకు గురై సృహ కోల్పోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిల పట్ల పీఈటి శుభాన్ భాషా తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా బాధ్యత వహించాలన్నారు.

# పెట్టుబడుల సాధనే లక్ష్యం



-మొదటిపేజీ తరువాయి

**తెలుగువారితో సమావేశం**

ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఓవిస్ ఆడిటోరియంలో జరిగే 'తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా' కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. ఈ సమావేశానికి సింగపూర్‌తోపాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ తదితర దేశాలకు చెందిన తెలుగు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు హాజరుకానున్నారు. ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి సుమారు 1,500 మంది ప్రతినిధులు రానున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు దేశంలోనే కాకుండా విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా చేయటం, ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు, నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై తెలుగు డయాస్పోరా సమావేశం దృష్టి సారించనుంది. అలాగే జీరో పావర్టీ మిషన్‌లో భాగమైన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం కోరనున్నారు.

**పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అధ్యయనం**

పర్యటనలో రెండో రోజైన సోమవారం సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రి గన్ కిమ్ యాంగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ అవుతారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై అధ్యయనం కోసం సింగపూర్‌లోని బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అనంతరం సస్టెయినబుల్ అర్బన్ డెవలప్‌మెంట్‌పై నిర్వహించే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో సీఎం బృందం పాల్గొంటుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా సింగపూర్ నిర్మించిన స్పోర్ట్స్ స్కూల్‌ను కూడా సీఎం బృందం సందర్శిస్తుంది. పోర్టు ఆధారిత పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఎకో సిస్టమ్ తదితర అంశాలను పరిశీలించేందుకు సీఎం బృందం టువాస్ పోర్టులో పర్యటిస్తుంది. అనంతరం పెట్టుబడిదారులతో నెట్‌వర్కింగ్ కోసం ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షో కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు.

**సింగపూర్ బిజినెస్ లీడర్లతో సమావేశం**

సీఎం పర్యటనలో మూడో రోజు ఏఐ సింగపూర్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, కేప్పెల్, జీఐసీ లాంటి ప్రముఖ సంస్థలతో వరుస భేటీలు జరుగుతాయి. ఐటీ, ఫిన్ టెక్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో 10కిపైగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చలు జరుపుతారు. అనంతరం సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో సీఎం చంద్రబాబు సమావేశమవుతారు. సింగపూర్ మాజీ ప్రధాని లీ హ్సియన్ లూంగ్‌తో కూడా భేటీ అవుతారు. సింగపూర్‌లోని జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్‌ను సందర్శించి పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌పై అధ్యయనం చేస్తారు. సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈవోల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని పోర్టులు, మౌలిక సదుపాయాలపై సీఎం చర్చించనున్నారు.

**హోం, విదేశాంగ మంత్రులతో భేటీ**

నాలుగో రోజు పర్యటనలో భాగంగా కేపిటా ల్యాండ్, సుమితోమో మిట్సుయి బ్యాంక్, టెమసెక్ సంస్థలతో సీఎం సమావేశం అవుతారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తోనూ భేటీ కానున్నారు. చివరి రోజైన 31వ తేదీన సింగపూర్ హోం మంత్రి కె.షణ్ముగంతోపాటు స్థానిక ప్రతినిధులతో సమావేశం అవుతారు. అదే రోజు రాత్రి హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు. సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు లోకేశ్, నారాయణ, టీజీ భరత్, పలువురు ఐఏఎస్ అధికారులు సింగపూర్ పర్యటనలో పాల్గొంటున్నారు.

**విశ్వసనీయ భాగస్వామ్యం పునరుద్ధరణకు అవకాశం సీఎం చంద్రబాబు**

సింగపూర్‌తో విశ్వసనీయ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు తన సింగపూర్ పర్యటన దోహదపడుతుందని సీఎం పేర్కొన్నారు. తన పర్యటనపై సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'సింగపూర్.. ఏపీకి అత్యంత విలువైన భాగస్వాముల్లో ఒకటి.. ఉత్సాహవంతమైన తెలుగు సమాజానికి నిలయం. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ ముఖ్యమైన భాగస్వామిగా ఉంది. ఆసియాలో అత్యంత అభివృద్ధి చెందిన, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే ఆర్థిక వ్యవస్థల్లో సింగపూర్ ఒకటి. సింగపూర్ పర్యటన.. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచవేదికపై ప్రచారం చేయడంతోపాటు ఏపీ కొత్తగా తీసుకొచ్చిన ప్రగతిశీల పారిశ్రామిక విధానాలను వివరించడానికి ఉపయోపడుతుందని ఆశిస్తున్నా.' అని ఆ పోస్టులో తెలిపారు.

# లొంగిపోయిన అగ్ర మావోయిస్టులు..

-మొదటిపేజీ తరువాయి

కమలేశ్, ప్రస్తుతం తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీకి ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో %గ్గాజవీ% హోదాలో ఉన్నారు. చత్తీస్‌గఢ్‌లో పలు ఆపరేషన్లలో వీరు కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ వైఫల్యాలు, కేంద్ర కమిటీ విధానాలపై విసుగు చెంది, ఈ సిద్ధాంతం ఇక చెలామణి అవ్వదని గ్రహించి లొంగిపోయినట్లు మావోయిస్టులు చెప్పారు. కమలేష్‌పై ఆంధ్రప్రదేశ్‌లో రూ.20 లక్షల రివార్డు, అరుణపై రూ.5 లక్షల రివార్డు ఉంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మీడియాతో మాట్లాడారు. లొంగిపోయిన మావోయిస్టు దంపతులకు తక్షణ ఉపశమనంగా ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున చెక్కులను అందచేశామని తెలిపారు. అల్లురి సీతారామరాజు జిల్లాలో ఆపరేషన్ బృందాలు మావోయిస్టుల ఆయుధాలు, డంప్ స్వాధీనం చేసుకుందని చెప్పుకొచ్చారు. వీటిలో మొత్తం 18 ఆయుధాలు ఉన్నాయని.. రైఫిళ్లు, 606 లైవ్ రౌండ్లు, 37 కిలోల కార్డెక్స్ వైర్లు, ఇతర పరికరాలు ఉన్నాయని వెల్ల డించారు. ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇటీవల ప్రజల్లో బాగా చైతన్యం వచ్చిందని.. పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు జాయింట్ ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. ఏపీ పోలీసులు ఫీల్డ్ లెవల్లో బాగా పని చేసి మంచి ఫలితాలు చూపించారని చెప్పుకొచ్చారు. వయలెన్స్ పోతేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమవుతుందని.. అందుకే వీటిపై ప్రధానంగా దృష్టి పెట్టామని ఉద్ఘాటించారు. గతంలో లొంగిపోయిన మావోయిస్టులకి కూడా నేడు రివార్డులు అందజేస్తున్నామని ప్రకటించారు. మావోయిస్టులు పునరాలోచన చేయాలని సూచించారు ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా. హింసాత్మక ఘటనలతో సాధించేదేమీ లేదని స్పష్టం చేశారు. ఏపీ ఇప్పుడు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉద్ఘాటించారు. మావోయిస్టులు మీ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని సూచించారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి వస్తే... ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ మధ్య కాలంలో ఐదుసార్లు ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ఈ ఆపరేషన్లలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందగా, వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు ఉదయ్, ఏపీ మావోయిస్టు కమిటీ సభ్యులు అరుణ, జగన్, డివిజనల్ మావోయిస్టు కమిటీ కార్యదర్శి రమేశ్ ఉన్నారని గుర్తుచేశారు. అలాగే వీరి నుంచి 8 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. %ఖ+% కేడర్‌లో ఇప్పటివరకు నలభై ఏడుమంది మావోయిస్టులు లొంగిపోయారని చెప్పుకొచ్చారు. విధుల్లో అద్భుత ఫలితాలు సాధించిన పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు. %ఖ+% కేడర్‌లో పనిచేస్తున్న మావోయిస్టులు అందరూ లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. సరెండర్ పాలసీ ప్రకారం మావోయిస్టుల లొంగుబాటుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సహకరిస్తోందని అన్నారు. మావోయిస్టులపై ఉన్న రివార్డ్‌తో పాటు, ఇంటి స్థలం, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఇరవై మంది ఏపీ వారు ఉన్నారని గుర్తుచేశారు. అందులో అయిదు మంది %గ్గాజవీ% హోదాలో ఉన్నట్లు తమకు సమాచారం ఉందని చెప్పారు. మావోయిస్టులు తమకు లొంగిపోకుండా సోషల్ ప్రాబ్లమ్ అని ఇంకా చెప్పడమనేది సరికాదని.. ఏపీలో ఎక్కడా ఇప్పుడు మావోయిస్టులు లేరని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో మావోయిస్టులు భాగస్వామ్యం కావాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా విజ్ఞప్తి చేశారు.

**గంజాయి రవాణాను చాలావరకు అరికట్టాం: డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**

గంజాయిపై ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కీలక వ్యాఖ్యలు చేశారు. గంజాయి రవాణా చేసే వారిపై క్విట్ ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. గంజాయి రవాణాను చాలావరకు అరికట్టామని అన్నారు. గంజాయి సాగును పూర్తిగా నివారించి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. ఈ విధానం వల్ల చాలామంది గంజాయికి దూరంగా ఉంటున్నారని చెప్పుకొచ్చారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేలా పని చేస్తున్నామని వెల్లడించారు. గంజాయి అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆధారాలు లేని ఆరోపణలపై తాము స్పందించమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు

# బెజవాడ మెట్రో డిటైల్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. జులై 25న ప్రాజెక్టులకు టెండర్లు పిలుస్తోంది ప్రభుత్వం. ఈ క్రమంలో ప్రజలకు దీనిపై ఆసక్తి నెలకొంది. విజయవాడ మెట్రోలో ఏయే రూట్లలో వెళ్తాయి? విజయవాడ మెట్రోను పరిశీలిస్తే ఇది 66.2 కిలోమీటర్లు. దీన్ని ఫేజ్ 1ం, ఫేజ్ 1ః, ఫేజ్ 2ః మూడు భాగాలు చేశారు.

ఫేజ్ 1ం: గన్నవరం బస్టాండ్ నుంచి విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు ఉంటుంది. దీని పొడవు 25.9కి.మీ. ఇందులో 23 కిలోమీటర్లు ఎలివేటెడ్ మెట్రో ఉంటుంది. అంటే హైదరాబాద్‌లో ఉన్నట్టు రోడ్డు పైన పిల్లర్లు వేసి ఆ పైన రైలు ట్రాక్ ఉంటుంది. 2.9 కిలోమీటర్ల మేర మాత్రం అండర్ గ్రౌండ్ మెట్రో ఉంటుంది. యోగాశ్రం, గన్నవరం ఎయిర్ పోర్టు, కీసరపల్లి దగ్గర అండర్ గ్రౌండ్ మెంట్రో ఉంటుంది.

ఫేజ్ 1ం రూట్, స్టాప్స్.. గన్నవరం బస్టాండ్, గన్నవరం, యోగాశ్రం, గన్నవరం ఎయిర్ పోర్టు, కీసరపల్లి, వేల్పూరు, గూడవల్లి, శ్రీచైతన్య కాలేజ్, నిడమానూరు రైల్వే స్టేషన్, నిడమానూరు, ఎనికేపల్లి, ఎంబీటీ
సెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు రింగ్, గుణదల, పడవలరేవు, మాచవరం డౌన్, సీతారాంపురం సిగ్నల్, బీసెంట్ రోడ్, రైల్వే స్టేషన్ ఈస్ట్, రైల్వే స్టేషన్ సౌత్, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్. (అంటే ఒక రకంగా ఇది ఏలూరు రోడ్ రూట్ )

ఫేజ్ 1ః : విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు ఉంటుంది. దీని పొడవు 12.5 కి.మీ. మొత్తం ఎలివేటెడ్ కారిడార్ ఉంటుంది. భూగర్భంలో ఏమీ ఉండదు.

ఫేజ్ 1ం రూట్, స్టాప్స్ : పండిట్ నెహ్రూ బస్టాండ్, విక్టోరియా



మ్యూజియం, మున్సిపల్ స్టేడియం. టిక్కల్ రోడ్, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, అశోక్ నగర్, కృష్ణా నగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకి,
పెనమలూరు వరకు ఉంటుంది. (అంటే ఇది ఒక రకంగా బందర్ రోడ్ రూట్). ఫేజ్ 1 మొత్తం 38.4 కిలోమీటర్లు

ఫేజ్ 2 : ఫేజ్-2 విషయానికి వస్తే విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి రిజర్వాయర్ స్టేషన్ వరకు ఉంటుంది. దీని పొడవు 27.8 కిలోమీటర్లు. ఇందులో కేవలం 4.7 కిలోమీటర్లు మాత్రమే ఎలివేటెడ్ కారిడార్. మిగిలిన 23.1 కిలోమీటర్ల రైలు మాత్రం అండర్ గ్రౌండ్ లోనే ఉంటుంది. అంటే బస్టాండ్ నుంచి అమరావతిలోకి ఎంట్రీ అయ్యేవరకు ఎలివేటెడ్ రాడార్ ఉంటుంది. అమరావతిలో మొత్తం అండర్ గ్రౌండ్ కారిడార్. ఫేజ్ 2లో కృష్ణానది మీద బ్రిడ్జిని కూడా నిర్మించాల్సి ఉంటుంది. ఫేజ్ 2 రూట్, స్టాప్స్ : విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, మహానాడు, కృష్ణా కెనాల్ జంక్షన్, పొల్కంపాడు, ఉండవల్లి సెంటర్, ఉండవల్లి, వెంకటపాలెం (తూర్పు), వెంకటపాలెం (పశ్చిమం), తాళ్లాయపాలెం, మందడం, ఉద్దండరాయునిపాలెం, లింగాయపాలెం, ది స్క్వేర్ స్టేషన్, సెంట్రల్ పార్క్ స్టేషన్, సెరిమోనియల్ స్పేస్ స్టేషన్, అసెంబ్లీ స్టేషన్, ఎఫ్ జీ స్టేషన్, జీహెచ్‌స్టేషన్, అమరావతి రిజర్వాయర్ స్టేషన్

ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకారం.. విజయవాడ మెట్రో ఫేజ్ 1, ఫేజ్ 2 మొత్తం కలిపి 66.2 కిలోమీటర్లు. ప్రస్తుతం దీంట్లో ఫేజ్ 1 మీద ముందుకు వెళ్లనుంది ప్రభుత్వం. దీనికోసం రూ.10,118 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టుకు టెండర్లు పిలవనుంది. దీన్ని ఎప్పటిలోపు కంప్లీట్ చేయాలి? అనే అంశం టెండర్లలో పొందుపరచనుంది ప్రభుత్వం.

**మూడేళ్లలో పూర్తి**

మెట్రో రైల్ ప్రాజెక్ట్ ను రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. 2014 ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం విశాఖపట్టణం, విజయవాడలలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందన్నారు. ఫీజుబులిటీ రిపోర్టు స్టడీ చేయడానికి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కేంద్రం అనుమతించిన మేరకు మెట్రో రైల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. విశాఖపట్టణంలో మెట్రో రైల్ కు టెండర్లు ఇవ్వడం జరిగిందని, నేడో, రేపో విజయవాడ మెట్రోకు టెండర్లు పిలవటం జరుగుతుందని నారాయణ తెలిపారు. కేంద్రం మెట్రో రైల్ నిర్మాణానికి పాలసీ మార్చిందని మారిన పాలసీ ప్రకారం మెట్రో నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. అందుకనుగుణంగా నిన్న జరిగిన కేబినెట్ భేటీలో మెట్రో రైల్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 20 శాతం, కేంద్రం వాటాగా 20, మిగతాది కేంద్రం అనుమతితో సాఫ్ట్ లోన్ ను 30 సంవత్సరాల కాలపరిమితితో తక్కువ వడ్డీ రేటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి కేంద్రం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పీజుబులిటీ చేపట్టి మెట్రో రైల్ నిర్మాణాన్ని చేపట్టకుండా పక్కన పడేసిందన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. మెట్రో రైళ్ల నిర్మాణాలను బెంగళూరు, హైద్రాబాద్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందని నారాయణ తెలిపారు.

## ప్రమాదంలో రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం

-మొదటిపేజీ తరువాయి

పన్నేతర ఆదాయాలు) అత్యంత మందగమనం చూపించాయని అన్నారాయన. జీఎస్‌టీ, సేల్స్ టాక్స్ ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్ ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది ఏపీలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది ఏపీలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి గతేడాది త్రైమాసికంతో పోలిస్తే ఈ ఏడాది.. జీఎస్‌టీ ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు తక్కువగా ఉన్నాయి కొన్ని శాఖల్లో అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు ఉంది రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి కేంద్రం నుంచి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14 శాతం మాత్రమే పెరిగింది అప్పులు మాత్రం మూడు నెలల్లో ఏకంగా.. 15.61శాతం వేగంతో పెరిగాయి ఇది ఏపీపై ఆర్థిక ఒత్తిడికి సంకేతం అని జగన్ అన్నారు. అలాగే.. చంద్రబాబు ప్రభుత్వం ఖర్చులు, సొంత ఆదాయాలపై కాకుండా అప్పులపై ఆధారపడుతున్నాయని, ఇది ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా మారిందని జగన్ అభిప్రాయపడ్డారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అప్పులపై చంద్రబాబు చేసిన తప్పుడు లెక్కల ప్రచారం(రూ.14 లక్షల కోట్లంటూ..) గురించి తెలిసిందే. అంతేకాదు.. ఆ సమయంలో ఏపీ మరో శ్రీలంక అయిపోతోందంటూ గగ్గోలు పెట్టారాయన. అయితే మొత్తంగా జగన్ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు రూ.3,39,580 కోట్లు మాత్రమేనని కూటమి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ఇంకోవైపు.. ప్రతీ మంగళవారాన్ని అప్పుల వారంగా మార్చేసుకున్న చంద్రబాబు, కేవలం 12 నెలల్లోనే 1,37,546 లక్షల కోట్ల అప్పు చేయడం విశేషం.

## ఉచిత బస్సులో రాష్ట్రమంతా తిరగొచ్చు

-మొదటిపేజీ తరువాయి



**అన్నవరంలో శనివారం జరిగిన 'సుపరిపాలన-తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఆర్టీసీ అధికారులతో తాను, మంత్రి లోకేశ్ సమావేశమయ్యామన్నారు. ఆ సందర్భంలో, రాష్ట్ర మహిళలు పనిలేకుండా ప్రయాణించరని, దానికి అనుగుణంగా ఉచిత ప్రయాణం జిల్లాకే పరిమితం కాకుండా రాష్ట్రమంతా అమలు చేయాలని లోకేశ్ ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు ఐదు రకాల బస్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. అదే సమయంలో ఆటోడ్రైవర్లు ఇబ్బంది పడకుండా వారికి ప్రత్యేక పథకం అమలు చేస్తా మని, దాన్ని త్వరలోనే వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ఇటీవల బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా ఇస్తున్న సాయంలో అధికశాతం నాటి ప్రభుత్వంలో నాసిరకం మద్యం తాగి కిడ్నీ, లివర్ పాడైన కేసులు ఉన్నాయని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద 54లక్షల మంది రైతులకు మూడు విడతల్లో కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలిపి రూ.20 వేలు అందజేస్తామన్నారు. పరిశ్రమల స్థాపన కోసం సీఎం అహర్నిశలూ కష్టపడుతున్నా, కొందరు పారిశ్రామికవేత్తలు 'మీ రాష్ట్రంలో అవినీతి భూతం ఉందని, అది ఉంటే తాము రాలేమ' ని చెబుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర భవిష్యత్ కోసం, మరోసారి ఆ భూతం రాకుండా తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రజల చేతిలోనే ఉందని అచ్చెన్న అన్నారు.**

## రాబోయే రెండు రోజులు ఏపీలో వర్షాలే.. వర్షాలు

విశాఖపట్నం: వాయుగుండం క్రమంగా బలహీనపడి ప్రస్తుతం జార్ఖండ్ పరిసర ప్రాంతంలో కొనసాగుతుంది. ఇది మరింతగా బలహీన పడుతోందని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తర బంగాళఖాతంపైన ఉన్న ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా మారిందని వెల్లడించారు. మరోవైపు విదర్భ నుంచి చత్తీస్‌ఘడ్ మీదుగా ఉత్తర బంగాళఖాతం వరకు ద్రోణి కొనసాగుతోందని వివరించారు. వీటి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే రెండు రోజులు పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతీ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. శ్రీకాకుళం, అల్లూరి, మన్యం, ఏలూరు జిల్లాలో శనివారం భారీ నుంచి అతీ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పారు. ఉత్తరకోస్తాలో విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉందని... ఒకటి రెండుచోట్ల అతీభారీ వర్షాలు కురుస్తాయని అన్నారు. దక్షిణ కోస్తాలో పలుచోట్ల వర్షాలు పడతాయని... ఒకటి, రెండుచోట్ల భారీ వర్షాలు పడతాయని తెలిపారు. ఉత్తరకోస్తా తీరం వెంట బలమైన ఈదురు గాలులు ఉంటాయని... ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని, మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## వందనం...అయోమయం

-మొదటిపేజీ తరువాయి

తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం నగదు ఇంకా జమకాక పోవడంతో తల్లిదండ్రులు రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఆందోళన చెందుతున్నారు. గ్రామ సచివాలయం సిబ్బందికి వెళ్లి ఫిర్యాదు చేసినా తాము ఫిర్యాదును రెయిజ్ చేశామని, కొద్దిరోజులు ఓపిక పట్టాలని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు.అయినా సరే తల్లికి వందనం పథకం నగదు జమ కావడంతో ఆలస్యం అవుతుండటంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ లో ఒకటైన తల్లికి వందనం పథకం ఇంకా కొంతమంది తల్లుల ఖాతాలోకి జమ కాక పోవడాన్ని ప్రశ్నిస్తున్నారు.సచివాలయం దగ్గరికి వెళ్లి తల్లికి వందనం నగదు మాకు జమ కాలేదని అడిగితే కొంతమందికి విద్యుత్తు బిల్లు మూడు వందల యూనిట్లు దాటడం అని చూపిస్తుందని చెబుతున్నారు. అయితే అత్యధికంగా వచ్చిన విద్యుత్తు బిల్లులకు సంబంధించి విద్యుత్తు శాఖ అధికారుల వద్దకు వెళ్లి అడిగితే వారు మాత్రం అక్కడ అప్ డేట్ అయిందని చెబుతున్నారు. తల్లిదండ్రులు కరెంట్ ఆఫీస్ లో క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకుని మరలా సచివాలయం దగ్గరికి వచ్చి సమర్పించినా కానీ నగదు జమ కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సచివాలయంలో ఇంకా నగదు ఎందుకు జమ కాలేదని అడిగితే తాము గ్రీవెన్స్ పెట్టామని, అది అలాగే ఉందని చెబుతున్నారు. విద్యుత్తు శాఖ సిబ్బంది దీనికి సంబంధించిన డేటా ప్రభుత్వానికి ఇంకా అందించారో లేదు తెలియదంటున్నారు. గ్రీవెన్స్ లో మాత్రం కంప్లైంట్ అలాగే ఉండటంతో నగదు జమ కావడం లేదు. దీనిపై ప్రజాప్రతినిధులతో పాటు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటికి వస్తున్న ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు

## పెద్ద ప్రయత్నంలో సీఎం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడే నిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. ప్రధానినరేంద్ర మోదీ రీ లాంచ్ చేసిన తర్వాత అమరావతి పనులు వేగం అందుకున్నాయి. ఇక ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు చంద్రబాబు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు. శాశ్వత భవనాల నిర్మాణాన్ని మొదటిదశ పనులను మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇక ఈ లోపు అమరావతికి అవసరమైన సొబగులు అద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని ఉండేందుకు చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్టుకు వేగంగా అడుగులు పడుతున్నాయి.అందులో భాగంగా అమరావతిలో అంతర్జాతీయ ఎయిర్ పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రస్తుతం విజయవాడకు గన్నవరం ఎయిర్ పోర్టు ఉన్నప్పటికీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించాలని కూడా డిసైడ్ అయ్యారు. ఇందుకోసం మరో నలభై వేల ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. రైతులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుంది. రైతులు కూడా తమ భూములను ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అదే జరిగితే మొత్తం డెబ్బయి వేలఎకరాల్లో రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతుంది.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజల కోసమే శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు





**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 27**

ప్రజల అవసరాలను పరిగణలోనికి తీసుకుని కనిగిరి పట్టణంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.శనివారం కనిగిరి పట్టణంలోని10వ సచివాలయంలో నూతన శాశ్వత ఆధార్ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్మాట్లాడుతూ పట్టణ ప్రజలకు త్వరిత గతిన సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని దీన్ని పట్టణ ప్రజలు సధ్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆధార్ సెంటర్‌కు వెళ్లి ఫొటోలు దిగి కార్డులు తీసుకోవడం కష్టంగా ఉండడంతో మరో ఆధార్ సెంటర్ మంజూరు అయినది కనుక సచివాలయం ఉద్యోగులు ఆధార్ కేంద్రం కొరకు తెలియ జేసి ప్రతి ఒక్కరు ఆధార్ కేంద్రాన్ని సధ్వినియోగం చేసుకునేలే అవగాహన కల్పించాలని సిబ్బంది కి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు పులి శాంతి, మాణిక్య రావు,కౌన్సిలర్స్ దేవకీ రాజేవ్, పులి శ్రీనివాసులు రెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనువాసుల రెడ్డి,ఫిరోజ్, మనోజ్ రెడ్డి,సచివాలయం ఉద్యోగులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతాన్ని నిషేధించాలి







## కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 27**

ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చేసేందుకు మున్సిపల్ కమీషనర్ పి. మోహన్ రెడ్డి వినూత్న రీతిలో శ్రీకారం చుట్టారు. శనివారం కనిగిరి పట్టణంలో ఎం. ఎస్ ఆర్ రోడ్డు, ఒంగోలు బస్టాండ్, తీగల్లగొంది తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. చికెన్, మటన్ షాపుల యజమాలతో మాట్లాడి కవర్లు లేకుండా టిఫిన్ బాక్స్ లు తెచ్చుకున్న వారికి కేజి చికెన్ 5 రూపాయలు, మటన్ 10 రూపాయలు తగ్గిస్తున్నట్లు బోర్డులు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన కలిగే నష్టాలను ప్రతిరోజూ మునిసిపల్, సచివాలయ సిబ్బంది ద్వారా దుకాణదారులకు అవగాహన కల్గించామన్నారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా చెత్త రహిత పట్టణాలలో ప్రకాశం జిల్లాలో కనిగిరి మున్సిపాలిటీ మొదటి స్థానం, రాష్ట్రంలో 18వ స్థానం సాధించిందని మునిసిపల్ కమీషనర్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో జిల్లాలో ప్రదమ ర్యాంకు వచ్చేందుకు కృషి చేసిన మునిసిపల్, సచివాలయ సిబ్బందికు కృతజ్ఞతలు తెలిపారు.

# మామిడి పంపిన రైతుల రైతు సేవకేంద్రల్లో వివరాల తెలుసుకోండి





**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 26**

బంగారుపాళ్యం మండలంలోని రైతులు ఫ్యాక్టరీకి పంపిన మామిడి పంటకు సంబంధించి,వారి వివరాలు ఇప్పటికే రైతు సేవా కేంద్ర సిబ్బందికి అందజేయబడినట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి తెలియజేశారు ఫ్యాక్టరీకి మామిడి పంపిన ప్రతి రైతు తమ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి, తమ వివరాలు మరియు బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిచూసుకోవాలని సూచించారు.రైతుల వివరాలు ఖచ్చితంగా ఉండేలా రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు వీఆర్వోలు ప్రతి రైతుతో మాట్లాడి, వారి వివరాలను ధృవీకరించి ఎరైన డేటాను అందజేయాలన్నారు.సమావేశంలో ఉద్యాన అధికారి బంగారుపాళ్యం, సాగ రిక వ్యవసాయ అధికారి చిట్టిబాబు, మరియు భారతి, మండలం లోని విఆర్ఓ లు పాల్గొన్నారు

# పొట్లపూడిలో టిడిపి ఆధ్వర్యంలో సూపరిపాలన తొలి అడుగు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 26**



టిడిపి ఆధ్వర్యంలో సూపరిపాలన అడుగు కార్యక్రమంశనివారం పోట్లపూడి గ్రామంలో జరిగినది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిదులుగా తోటపల్లి గూడూరు మండల టీడీపి అధ్యక్షులు కొణతం. రఘుబాబు, సీనియర్ నాయకులు ప్రముఖ అడ్వకేట్ ఈదూరు. భాస్కరయ్య విచ్చేశారు. దళిత వాడ లో ఇంటింటికి తిరుగుతూ, ఈ తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం అములు చేసిన పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అదే విధంగా వారికి ఉన్నటు వంటి సమస్యలు తెలుసుకొని “మై టీడీపి ‘యాప్ లో పొందుపరచడ మైనది. ఈ కార్యక్రమంలో నీటి సంఘం మాజీ అధ్యక్షలు . భరత్ కుమారరెడ్డి, పి వెంకయ్య, వేణుఆర్కాటివెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో ఆకట్టుకున్న చిన్మయా విద్యార్థుల భగవద్గీత పారాయణం






**శ్రీసిటీ,స్వర్ణ సాగరం జూలై 26, 2025:**

శ్రీసిటీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం స్థానిక చిన్మయ విద్యాలయ విద్యార్థులు ఆలపించిన భగవద్గీత పారాయణం ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థులు పాల్గొని భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తయోగ విశిష్టతపై భక్తి శ్రద్ధలతో పారాయణం చేశారు. చిన్మయ మిషన్ 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగమైనట్లు చిన్మయ ఉపాధ్యాయులు పి.రామచంద్రన్, వి.సంధ్యారెడ్డి పేర్కొన్నారు. శ్రీసిటీ ఆలయ ఆవరణలో పచ్చదనం నిండిన చల్లని ఆహ్లాదకర వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం తమ విద్యార్థులకు ఎంతో హాయిని, సరికొత్త అనుభూతిని ఇచ్చిందని స్కూల్ యాజమాన్యం పేర్కొంటూ, అన్ని వసతులు సమకూర్చి తమకు ఈ అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవాణి నిర్వాహకులు విద్యార్థులకు ప్రత్యేక బహుమతులతో పాటు స్వామివారి తీర్థ, అన్న ప్రసాదాలను అందచేశారు. శ్రీసిటీ ప్రతినిధులు మధు రెడ్డి, పి.బి.ఎస్.శాస్త్రి, పల్లేటి బాలాజీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# సచివాలయం తనిఖీ చేసిన కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి



**కనిగిరి స్వర్ణ సాగరం జూలై27**

సచివాలయం ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు అందించాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు.శనివారం కనిగిరి పట్టణంలోని 10వ సచివాలయంను ఆయన తనిఖీ చేసి సకాలంలో సిబ్బంది సచివాలయానికి వచ్చి విధులు నిర్వర్తించాలనిఆదేశించారు. అనంతరం హాజరు పట్టిక మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలును అవినీతికి తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను స్వీకరించుకొని నిర్ణత కాలంలో పరిష్కరించాలని ఆయన తెలిపారు.ప్రజల పట్ల ప్రేమాను రాగాలు కలిగి అందుబాటులో ఉండాలని సచివాలయం ఉద్యోగులకు హెచ్చారించ్చారు.

# పార్టీ బలోపేతానికి సమర్ధవంతంగా కృషి చేయగల వ్యక్తి తిరుమలశెట్టి కోటేశ్వరరావు



**నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి**

**కోట స్వర్ణసాగరం జులై 26**

ఇటీవల ఉనుగంటపాలెం సొసైటీ చైర్మన్గా నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన నివాసంలో శనివారం కోట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నిక కాబడిన తిరుమలశెట్టి కోటేశ్వరరావుకు జగన్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ చేపట్టే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ,ప్రజా సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోటేశ్వరరావుకు జగన్మోహన్ రెడ్డి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తిరుమలశెట్టి కోటేశ్వరరావు పార్టీ బలోపేతానికి సమర్థవంతంగా కృషి చేస్తారని, కోటేశ్వరరావు గతంలో కూడా రెండుసార్లు కోట పట్టణ అధ్యక్షుడిగా, నియోజకవర్గ అధికార ప్రతినిధిగా సేవలందించున్నారని 27 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నారని ఎంతో బాధ్యతగా పనిచేస్తారని తెలిపారు.

# కురుగొండలో లేగ దూడలకు అందాల పోటీలు





## బహుమతులను పంపిణీ చేసిన టిడిపి సీనియర్ నేత దారా అంకయ్య

**స్వర్ణ సాగరం ఓజిలి జూలై 26:**

పశుసంవర్ధక శాఖలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి సీనియర్ నేత దారా అంకయ్య అన్నారు. మండల పరిధిలోని కురుగొండ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడలకు అందాల పోటీలను దారా అంకయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు లేగ దూడల పోటీలను నిర్వహించి గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. పశుసంవర్ధక శాఖ ఏడి గోవర్ధన్ మాట్లాడుతూ వర్షాకాలంలో లేగ దూడలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేగ దూడలకు ఆడ దూడలు పుట్టేందుకు సూదులు వేస్తున్నామని తెలియజేశారు. ప్రతి లేగ దూడలకు సూదులను వేయించుకోవాలని సూచించారు. పశుసంవర్ధక శాఖలో అమలవుతున్న పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి విజయ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# జయభారత్ హాస్పిటల్ వారి చొరవ తో గిరిజన పిల్లలకు గ్రహణ మొర్రి ఆపరేషన్స్



నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 26

సింహపురి వైద్య సేవా సమితి (జయభారత్ హాస్పిటల్ )నెల్లూరు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పది పడకల గిరిజన హాస్పిటల్ సంబందించి న ఆరోగ్య గుర్తింపు కార్డులు గ్రామాలలో రాస్తున్న సందర్భంలో జయభారత్ సిబ్బంది ఇందుకూరుపేట మండలం కోరుటూరు గిరిజన కాలని లో మనికలా జ్యోష్నవి మరియు వెంకటాచలం మండలం, ఇదగాలి గిరిజన కాలనీలలో తిరమలకొండ శ్రీలత అనే బాలికలకు గ్రహణ మొర్రి ఉందని తెలుసుకుని వారి తల్లి తండ్రులతో మాట్లాడి వారికి ఆపరేషన్ చేస్తామని చెప్పారు. ఈ విషయం హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ దృష్టి కి తీసుకురగా వారు స్వర్ణభారత్ ట్రస్ట్ ను సంప్రదించి చెన్నై లో ఉన్న మీనాక్షి అమ్మాల్ డెంటల్ కాలేజీ %డ%హాస్పిటల్ వారితో మాట్లాడి ఉచితంగా ఆపరేషన్ ఉచితంగా చేయిచడం జరిగినది అని గురుప్రసాద్ తెలిపారు. ఈ రోజు వారి తల్లిదండ్రులు, పిల్లలు జయబారత్ హాస్పిటల్ కు వచ్చారు, సుమారు 10సంవత్సరాల నుంచి మేము చాలా బాధపడుతున్నామని జయభారత్ హాస్పిటల్ వారి సహకారంతో మా పిల్లలకు బాగుచేయంచుకొన్నామని వారికి మేము రుణపడి ఉంటామని, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మాకు సహకరించిన గిరిజన హాస్పిటల్ ఇంచార్జి మొపూరు వెంకటేశ్వర్లు, పొట్లూరి శ్రీనివాసులు, డిప్యూటీ మేనేజర్లు మనోహర్, వెంకటేష్ స్థానిక కార్యకర్త సుబ్రహ్మణ్యం లకు ధన్యవాదములు తెలిపారు.

# కాంగ్రెస్ ఏపీ చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి తో ఇరిగినేని భేటీ



## కనిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చ

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 27

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్ర రత్నభవన్ లో నిన్న ఏపీసీసీ చీఫ్ శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డిని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదాతో కలిసి కనిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య కలిసి ఆమెతో జిల్లా పార్టీ నిర్మాణంపై అనేక విషయాలను చర్చించారు.ప్రధానంగా కనిగిరి నియోజకవర్గంలో పార్టీని సమస్తాగతంగా బలోపేతం చేయడానికి ఏ విధంగా కృషి చేయాలి ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్నటువంటి రాజకీయ పరిస్థితులు, పార్టీల బలా,బలాలు తదితర అంశాలపై ఇరిగినేని షర్మిలమ్మతో భేటీ అయి పలు విషయాలను ప్రస్తావించారు. తమ కుటుంబ నేపథ్యం, రాజకీయాల్లో గతంలో పెద్దాయన ఇరిగినేని తిరుపతి నాయుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, శాసనసభ్యుడిగా పనిచేసి కనిగిరి నియోజకవర్గంలో ఏ విధంగా ప్రజలకు సేవలు అందించేవారు, అలాగే కనిగిరి నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి పరిచారు తదితర విషయాలపై ఇరిగినేని వెంకట నరసయ్య షర్మిలమ్మకు వివరించారు.

# వరసిద్ధుడి సేవలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

కాణిపాకం జులై 26 స్వర్ణ సాగరం



కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని పూతలపట్టు శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్ దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే మురళీమోహన్ కి ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే తో పాటుగా అస్సాం రాష్ట్రం కామాఖ్య అమ్మవారి ఆలయ పండితులు దీక్షిత్ పండిట్ వారి బృందం ఉన్నారు. స్వామి వారిని దర్శనంతరం ఆలయ వేద ఆశీర్వాద మండపంలో వీరికి ఆలయ ఈవో పెంచల కిషోర్ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

# జడ్పీ చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 27



ప్రకాశం జిల్లా ఒంగోలు జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ స్వగృహం నందు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

# శ్రీసిటీని సందర్శించిన తైవాన్ వ్యాపార ప్రతినిధుల బృందం





## - రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాల పరిశీలన

శ్రీసిటీ,స్వర్ణ సాగరం జూలై 26, 2025:

రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాల పరిశీలనలో భాగంగా తైవాన్ దేశానికి చెందిన 14 మంది వ్యాపార ప్రతినిధుల బృందం శనివారం శ్రీసిటీని సందర్శించింది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బ్రాండెడ్ అథ్లెటిక్, క్యాజువల్ ఫుట్‌వేర్ తయారీదారు పౌచెన్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్క్స్ లిన్ నేతృత్వంలో విచ్చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మార్మట్, శ్రీసిటీ తరుపు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ సాదర స్వాగతం పలికారు.పారిశ్రామిక పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రత్యేకతలను వివరిస్తూ శివశంకర్ సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, అత్యుత్తమ సామాజిక మౌళిక సదుపాయాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పారిశ్రామిక అనుకూల విధానాలను హైలైట్ చేశారు. అంతర్జాతీయ తయారీరంగ పరిశ్రమలకు గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రాధాన్యతను విశదీకరించారు. తైవాన్ కు చెందిన రెచి ప్రెసిషన్ సంస్థ శ్రీసిటీలో డైకిన్ తో కలిసి ప్లాంట్ ఏర్పాటు చేయడాన్ని వారి దృష్టికి తెచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు అధికారులు వికాస్ మర్మత్, రంజిత్, గీతాంజలి, ఇన్వెస్ట్ ఇండియా ప్రతినిధి మనీష్ ప్రతినిధి తో పాటు వర్చువల్ గా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు % వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ బృందంతో ప్రత్యేక చర్చలు జరిపారు. ఈ చర్చల్లో రాష్ట్రంలో పెట్టుబడి అనుకూల వాతావరణంతో పాటు ప్రధానంగా శ్రీసిటీ-కుప్పం కారిడార్‌లో వ్యాపార సౌలభ్యం, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, బలమైన అనుసంధానం, ఇతర ప్రయోజనాలను ప్రస్తావించారు. సమర్థ నాయకత్వంలో రాష్ట్రంలోని పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని మార్క్స్ లిన్ ప్రశంసించారు. అలాగే శ్రీసిటీ మౌళిక సదుపాయాలూ, సమగ్ర అభివృద్ధిని స్లాగించారు.

# జి.వి.ఆర్.ఆర్ జూనియర్ కళాశాలలో కార్గిల్ విజయదివస్

నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 26




నెల్లూరు జి.వి.ఆర్ జూనియర్ కళాశాలలో శనివారంకార్గిల్ దివస్‌ఘనంగా నిర్వహించాకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏబీ రవికుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. విశిష్ట అతిథులుగా జనహిత వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు కళాశాల అబ్జర్వర్ పెద్దలు GV సాంబశివరావు మరియు జాయింట్ సెక్రటరీ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా 1999 వ సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వీర సైనికుడు వెటరన్ సార్జంట్ , ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విజయ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నా దేశ భూభాగంలో ఇంచు భూమి కూడా తాకనివ్వను అనేంత తెగువ, శత్రు దేశ సైనికులను సరిహద్దులు దాటించే వరకు పోరాడిన ధైర్యం, భరతమాత కోసం ప్రాణాలను సహితం లెక్కచేయకుండా అర్పించే దేశభక్తి, నాడు యుద్ధంలో సైనికులు విరోచితంగా పోరాడిన ప్రతిఫలంగా నేడు కార్గిల్ యుద్ధంలో చారిత్రాత్మక విజయం లభించింది. తర్వాత కష్ట సమయాలలో పాకిస్తాన్ సైనికులను ఆక్రమిత భారత భూభాగం నుంచి తరిమికొట్టిన దినం ఎప్పటికీ గుర్తుండి పోతుంది. ఈ విజయం నేటికీ 26 ఏళ్లు ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని నేడు మన కళాశాలలో కార్గిల్ విజయాన్ని ఘనంగా జరుపు కుంటున్నాము అని తెలియజేశారు. మరొక విశిష్ట అతిథి GV సాంబశివరావు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం త్రివిధ దళాలలో విద్యార్థులు పనిచేయాలని, చిన్నతనం నుండే దేశభక్తి కలిగి ఉండాలని, కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని తెలియజేశారు. కార్గిల్ యుద్ధంలో మన సైనికులు రక్తం గడ్డకట్టే చలిలో కూడా పాకిస్తాన్ సైన్యాన్ని తుద ముట్టించి మనకు విజయ తిలకాన్ని అందించడం జరిగింది. మన సైనికులు కొండల మీద అనేక కిలోమీటర్ల దూరం ప్రయాణించి రక్తం గడ్డకట్టే చలో కూడా కఠినమైన స్థాయిలోయుద్ధం చేసి మనకు విజయం సాధించి పెట్టారు. ఆ యుద్ధంలో ప్రాణాలు అర్పించిన వీర సైనికుల అందరికీ జోహార్లు, వారికి మనమిచ్చే ఘనమైన నివాళులే వారికి ఆత్మ శాంతి అని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం యుద్ధంలో మరణించిన వీర సైనికుల అందరికీ నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం విజయ్లును సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల NSS PO దోర్నాదుల వెంకటేశ్వర్లు మరియు కళాశాల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది....

# గణనాథుని సేవలో ప్రముఖులు



కాణిపాకం, జులై 26 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలో ప్రముఖులు శ్రీ స్వామివారిని దర్శించుకున్న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ ( సి ఈ సి) నెంబర్ శ్రీ చంద్ర ప్రకాష్ గోయల్ , స్వామి వారిని దర్శించుకున్నారు, వీరితోపాటు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మరియు కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ , ఫారెస్ట్ కన్సర్వేటర్ శ్రీధర్ , ఐఎఫ్ఎస్సి, సెల్వం, ఐఎఫ్ఎస్ వారు స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో చిత్తూరు డిఎఫ్ఓ భరణి, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, కాణిపాకం ఇన్చార్జి ఎస్ఐ చిరంజీవి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పంపిన రైతుల వివరాల పరిశీలనకు సూచనలు

స్వర్ణసాగరం తవణంపల్లి జూలై-26





మండలంలోని రైతులు ఫ్యాక్టరీకి పంపిన మామిడి పంటకు సంబంధించి, వారి వివరాలు ఇప్పటికే రైతు సేవా కేంద్ర సిబ్బందికి అందజేయబడినట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి తెలియజేశారు. ఫ్యాక్టరీకి మామిడి పంపిన ప్రతి రైతు తమ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి, తమ వివరాలు మరియు బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిచూసుకోవాలని సూచించారు. రైతుల వివరాలు ఖచ్చితంగా ఉండేలా రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు వీఆర్వోలు ప్రతి రైతుతో మాట్లాడి, వారి వివరాలను ధృవీకరించి సరైన డేటాను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యాన అధికారి బంగారుపాళ్యం సాగరిక, వ్యవసాయ అధికారి భారతి పాల్గొన్నారు.

# కుప్పం మున్సిపాలిటీ కొత్తపేటలో ఎన్. వి.సి. వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం





## కుప్పంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం స్వర్ణ సాగరం న్యూస్

ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని. ప్రతి ఒక్కరు చదువుతోపాటు ఉద్యోగంతో పాటు క్రీడల కూడా ఆడాలని , పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు 22 కోట్ల రూపాయలతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తూరాన్ని పనులు చురుకుగా జరుగుతున్నాయని రాబోయే కొన్ని రోజులలో స్టేడియం నిర్మాణం పూర్తి అవుతుందని. ప్రతి ఒక్కరూ ఆ స్టేడియంలో నిత్యం క్రీడలాడుతూ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందడానికి ప్రయత్నించాలని, కోరారు. ఈ ఒక టోర్నమెంట్ను నిర్వహిస్తున్న కొత్తపేట యువ నాయకుడు రాహుల్ కుమార్ ని అభినందనలు తెలిపారు. అదేవిధంగా కొత్తపేట ఎప్పుడు తెలుగుదేశ పార్టీకి కంచి కోటాని ఇక్కడ ఉండే ప్రజలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారని రాబోయే రోజుల్లో కొత్తపేట ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు గారు టిటిడి బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్ గారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి గోపీనాథ్ గారు కుప్పం నియోజకవర్గ విస్తీర్ణ విభాగ కమిటీ సభ్యులు మంజునాథ్ గారు కొత్తపేట ఇంచార్జ్ అప్పుముకేశ్ గారు నాయకులు మహేంద్ర గారు హరినాథ్ గౌడ్ గారు కృష్ణన్ గారు నరసింహులు గారు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి తీసుకెళ్దాం

## నేదురుమల్లి ఆధ్వర్యంలో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమంపై సమీక్ష

వెంకటగిరి-స్వర్ణసాగరం

నెల్లూరు జిల్లా కలువాయి మండల పరిది నందు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఇంటింటికీ తీసుకువెళ్ళి, ప్రజలను చైతన్యపరచాలని వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. శనివారం కలువాయి మండల కేంద్రంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మండల పరిధిలోని వైయస్సార్సీపి శ్రేణులకు"బాబు షూరిటీ మోసం గ్యారెంటీ" "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంయుక్తంగా బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ




పేరిట ప్రమాణ పత్రాలు పంపిణీ చేశారన్నారు. సాధ్యం కాని హామీలిచ్చిన చంద్రబాబు ఐదు కోట్ల మంది ప్రజలను సామూహికంగా మోసం చేశారని చెప్పారు. అధికారం చేపట్టి 13 నెలలవుతున్నా, తూతూమంత్రంగా ఒక్క గ్యాస్ సిలిండర్, అరకొరగా తల్లికి వందనం మినహా చేసిందేమీ లేదని గుర్తు చేశారు. ఆగస్టు మొదటివారం లోపు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సి ఉందని తాను క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమంలో పాల్గొంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి అనికుమార్ కుమార్ రెడ్డి,మండల కమిటీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న APSRTC ఉపఅధ్యక్షులు కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ పీస్ మునిరత్నం



కుప్పం స్వర్ణ సాగరం న్యూస్

కుప్పం నియోజకవర్గం కుప్పం మున్సిపాలిటీలో 15 వార్డు లో ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాను. భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాను. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చాను. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం గారు క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ గారు యూనిట్ ఇన్చార్జ్ అప్పు గారు కో క్లస్టర్ తిరుమగల్ , టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప మైనార్టీ నాయకులు అన్సర్ భాష గారు మాగి గారు మునియప్ప గారు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



స్వర్ణసాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మొక్కల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించేందుకు తరగతుల వారీగా విద్యార్థులకు పచ్చని మొక్కలను అందించి, గ్రీన్ పాస్ పోర్ట్ పేరుతో ఒక పుస్తకాన్ని శనివారం మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు వాణి , ఎకో క్లబ్ సమన్వయకర్త లక్ష్మయ్య లు అందించారు.

ఈ పాస్ పోర్ట్ లో మొక్క వ్యవహార నామం, సాంకేతిక నామం, ఏ తేదీన, ఏ ప్రాంతంలో మొక్కను నాటారనే వివరాలను పొందుపరచాల్సి ఉంటుంది. విద్యార్థులు తమకు ఇచ్చిన మొక్కకు వారి తల్లి పేరు పెట్టి, కుదిరిన చోట నాటాలి.తర్వాత ప్రతి మూడు నెలలకోసారి దాని ఎదుగుదల స్థితిని పాస్ పోర్టులో నమోదు చేస్తారు. సంవత్సరానికి రెండు సార్లు ఉపాధ్యాయుడు వీటిని నిర్ధారించి సంతకం చేయాల్సి ఉంటుంది. 'మొక్క ఎదుగుదలతో నా 'ప్రయాణం' అనే వాక్యంతో ఉన్న ఈ పాస్ పోర్టు విద్యార్థులను అమితంగా ఆకర్షిస్తోంది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సురేష్ బాబు, నాదెండ్ల మురళి, దాసు, సుజన తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ ఆరోగ్య లక్ష్యంగా అమర హాస్పిటల్ మెగా మెడికల్ చెకప్



రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 26

తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ ఏఎస్టిఎ ఫ్) సిబ్బందికి అమర హాస్పిటల్ లో శనివారం మెగా మెడికల్ చెకప్ ప్రారంభమయ్యింది. ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్త ఉత్తర్వులు మేరకు, టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు పర్య వేక్షణలో టాస్క్ ఫోర్స్ లో ని పోలీసులు, అటవీ శాఖ ఉద్యోగులతో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బందికి పూర్తి స్థాయి మెడికల్ చెకప్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్, హాస్పిటల్ ఎండీ డాక్టర్ గొరినేని రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ పీ శ్రీనివాస్ మాట్లాడుతూ టాస్క్ ఫోర్స్ సిబ్బందికి వార్షిక మెడికల్ చెకప్ చేయడానికి ఈ ఏడాది అమర హాస్పిటల్ ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. టాస్క్ ఫోర్స్ సిబ్బంది యావన్మందికి రెండు రోజులు పాటు మెడికల్ చెకప్ చేస్తున్నారని తెలిపారు. అమర ఎండీ రమాదేవి మాట్లాడుతూ టాస్క్ ఫోర్స్ సిబ్బంది పట్ల తనకు ప్రత్యేక గౌరవం ఉందని అన్నారు. పుష్ప సినిమాలో ఉన్నది సినిమా హీరో అయితే, రియల్ హీరోలు టాస్క్ ఫోర్స్ సిబ్బందే నని కొనియాడారు. మున్ముందు అవసరమైన ఇతర చికిత్సలు కూడా అందజేస్తామని చెప్పారు. అమర చైర్మన్ డాక్టర్ గొరినేని ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం గా ఉండటమే జీవితంలో నిజమైన విజయం సాధించడమని తెలిపారు. మెడికల్ చెకప్ లో భాగంగా రక్త పరీక్షలు, బీపీ, ఈసీజీ లాంటి టెస్ట్ లు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు జి. బాలిరెడ్డి. వీ. శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్, ఆర్ఐలు కృపానంద, సాయి గిరిధర్, సీఐ సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ, ఇంకా ఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బందితో పాటు హాస్పిటల్ జీఎం ఆనంద్, సీఈఓ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం మండల వైయస్సార్ పార్టీ అధికార ప్రతినిధిగా సోము



బంగారుపాళ్యం.స్వర్ణ సాగరం.జూలై 26

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల వైయస్సార్ పార్టీ అధికార ప్రతినిధిగా జంబువారిపల్లి పంచాయతీకి చెందిన సోము ను శనివారం వైఎస్ఆర్ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది వైఎస్ఆర్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు సునీల్ కుమార్,లలిత కుమారి,ఎంబి కుమార్ రాజా,రామచంద్రారెడ్డి, శిరీష్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ దాత్తత్రేయ రెడ్డి కి మండల వైకాపా నాయకులకు పంచాయతీ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో నిబంధనలను సరళీకరణ చేయండి



## నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 26

ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో సంక్లిష్టమైన నిబంధనలతో పేదలు ఇబ్బందుల గురవుతున్నారని వెంటనే నిబంధనలు సరలీకరించి పేదలకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కోరారు. మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ గారిని, సిపిఐ నాయకత్వం కలిసి ఇటీవల కురవి లో జరిగిన సిపిఐ జిల్లా మూడవ మహాసభలకు ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించిన రామచంద్రనాయక్ గారిని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను, బ్యాగును అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లలో కఠిన తరమైన నిబంధనలతో ఇబ్బందులకు గురవుతున్న లబ్ధిదారుల గురించి వినతి పత్రాన్ని అందజేసి రెండవ విడతలో నిబంధనలను సరళీకరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎక్కువ మ%శీ%దికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ , జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, కురవి టౌన్ కార్యదర్శి, తురక రమేష్, బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి- స్వర్ణ సాగరం

వెంకటగిరి నియోజకవర్గం నందు సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా వెంకటగిరి పట్టణములోని 12వ వార్డ్, మల్లమ్మ గుడి వీధి నందు పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించడమైనది ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలకు వివరించడమైనది ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడిసూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న కురుగొండ్ల సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న మన ప్రభుత్వం ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, AMC చైర్మెన్, తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, రాష్ట్ర, నియోజకవర్గం అనుబంద కమిటీ సభ్యులు, నియోజకవర్గం, పట్టణ మహిళ కమిటీ సభ్యులు,పట్టణ కమిటీ సభ్యులు, యువత, టీన్సప్ కమిటీ సభ్యులు, స్థానిక వార్డ్ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారద సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ విండో చైర్మన్ ను సన్మానించిన టిడిపి యువ నాయకుడు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 26

బంగారుపాళ్యం మండల చంద్రశేఖరపురం సింగల్ విండో చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన తగ్గువారిపల్లి పంచాయతీ కి చెందిన హేమచంద్ర నాయుడు ను శనివారం తుంబకుప్పం పంచాయతీ గడ్డమారుపల్లి కి చెందిన మోహన్ బాబు సాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంజునాథ్,చరణ్,ఆరిఫ్,హరి ,శ్రీనివాసులు, టిడిపి యువ నాయకులు పాల్గొన్నారు

# రోడ్లు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

బుట్టాయిగూడెం... బర్రింకలపాడు స్వర్ణ సాగరం



పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని ఏలూరు జిల్లా రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు, బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్.ఈ కె. విజయరత్నం, ఈ.ఈ వై.వి. కృష్ణబాబూజీ, డి.ఈ సి.హెచ్. హరికృష్ణ పాల్గొన్నారు,అధికారులు ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛం అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం నియోజకవర్గంలోని ఏడుమండలాల్లో రోడ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు,ప్రత్యేకించి గ్రామాలను కలిపే ప్రధాన రహదారులపై మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనుల గురించి చర్చ జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా తక్షణ చర్యలు చేపట్టాలి,అనుసంధాన రహదారుల అభివృద్ధికి వేగం పెంచాలి,అని అధికారులకు సూచించారు, ప్రజా అవసరాల దృష్ట్యా అవసరమైన ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ సి సి ఎ డే కార్యక్రమం

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 26



ఇందుకూరుపేట స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారంపల్లిపాడు ఐసిడిఎస్ సెక్టార్ పరిధి లో ముసలారెడ్డిపాలెం అంగన్వాడీ కేంద్రంలోఈ సి సీఈ డే కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సంద ర్భంగా అంగన్వాడి సిబ్బందికి అవసరమైసూచనలు సలహాలు అందజేశారు. కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఏసిడిపి ఓ ఎం రాజ్యలక్ష్మి సూపర్వైజర్ఎం శిరీష కార్యకర్త ఎన్ మంగమ్మ పాల్గొన్నారు

# వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ

ఏర్పేడు-స్వర్ణ సాగరం జులై 26



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు ఆగష్టు మాసంకు ముందుగానే ఇంటి వద్దకే రేషన్ పంపిణీలో భాగంగా పల్లం గ్రామపంచాయతీ పల్లం-1 డీలర్ కృష్ణ చైతన్య తన పరిధిలోనీ లబ్ధిదారులకు రేషన్ సరుకులను అందజేశారు. గతంలో ఆటో వద్దకు లేదా రేషన్ షాపుల వద్దకు వచ్చి రేషన్ సరుకులు తీసుకునే వాళ్ళమని వృద్ధాప్యం వలన నానా ఇబ్బందులకు గురయ్యే వారమని ఇప్పుడు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేస్తుండడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. నేను ఒక బాధ్యతగా కాకుండా ఒక సేవగా భావిస్తూ సరుకులను తమ ఇండ్ల వద్దకే వచ్చి అందజేస్తున్నామని డీలర్ కృష్ణ చైతన్య తెలిపారు.

## బంగారుపాళ్యం మండల వైఎస్సార్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సుబ్రహ్మణ్యం



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 26**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల వైఎస్ఆర్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా జంబువారిపల్లి పంచాయతీ కి చెందిన పి సుబ్రహ్మణ్యం ను వైకాపా అధిష్టానం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు తనకు ఈ పదవి రావడానికి కారకులైన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సునీల్ కుమార్,లలిత కుమారి, మాజీ జెడ్పీ చైర్మన్ ఎం.బి కుమార్ రాజా, రామచంద్రారెడ్డి,శిరీష్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, మండల వైకాపా నాయకులకు,జంబువారి పల్లి పంచాయతీ ప్రజలకు పేరుపేరున అభినందనలు తెలిపారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మద్దిపాటి



**గోపాలపురం స్వర్ణసాగరం**

గోపాలపురం మండలంలోని వెల్లచింతలగూడెం గ్రామంలో నిన్న రాత్రి సంభవించిన తీవ్ర గాలివాన బీభత్సం గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగించింది,సుమారు 20 ఇళ్లపై పైకప్పులు ఎగిరిపోవడంతో పాటు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగిన ఘటన చోటు చేసుకుంది, దీనివల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది, అదేవిధంగా, పశు నష్టం వంటి అనేక సమస్యలు కూడా ఈ గాలివాన కారణంగా కలిగాయి,ఈ నేపథ్యంలో, గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు వెలిచింతలగూడెం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు,అనంతరం సంబంధిత అధికారులతో సమావేశమై తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు, ప్రజలకు అవసరమైన సహాయం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మద్దిపాటి వెంకటరాజు , బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు,ప్రతి ఒక్కరి సురక్షతకు ప్రాధాన్యత ఇస్తామని, పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తయ్యేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, ఇలాంటి విపత్తుల సమయంలో ప్రజలకు అండగా ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.

## బంగారుపాళ్యం మండల వైఎస్ఆర్ పార్టీ కార్యదర్శి గా ముబారక్



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 26**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల వైఎస్సార్ పార్టీ మండల కార్యదర్శి గా తగ్గువారిపల్లి పంచాయతీ కి చెందిన ముబారక్ ను వైఎస్సార్ అధిష్టానం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ముబారక్ తెలిపారు తనపై నమ్మకం ఉంచి నియమించిన గౌరవ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి,పూతలపట్టు మాజీ శాసనసభ్యులు సునీల్ కుమార్,కన్వీనర్ రామచంద్రారెడ్డి,శిరీష్ రెడ్డి,ఎం.బి .కుమార్ రాజా,నాకు సహకరించిన మిత్రులకు, తగ్గువారిపల్లె గ్రామ పంచాయతీ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు

## విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన సదస్సు



**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రగతి స్వచ్ఛంద సంస్థ జీవన నైపుణ్యాలు (లైఫ్ స్కిల్స్) మరియు కెరియర్ గైడెన్స్ గోపి (పాఠశాల ప్రధానోపాధ్యాయులు) నారాయణ (ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్, లైఫ్ స్కిల్స్ నిపుణులు) చంద్రశేఖర్ (ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి సమన్వయకర్త) రామచంద్రయ్య (కో కన్వీనర్)ప్రధానోపాధ్యాయులు గోపి అభిప్రాయం:ప్రగతి సంస్థ విద్యార్థులకు జీవన నైపుణ్యాలను అందిస్తున్నందుకు, ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గాలను బోధిస్తున్నందుకు ప్రశంసించారు.లైఫ్ స్కిల్స్ నిపుణులు నారాయణ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా, వైఫల్యాలను అధిగమించాలి. క్లిష్ట పరిస్థితుల్లో ధైర్యంగా ఎదుర్కోవాలి. సమస్యలను ఆలోచనాత్మకంగా పరిష్కరించుకోవాలి. ఏదైనా సమస్య ఉంటే స్నేహితులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చర్చించాలి. పరీక్షల్లో మార్కులే ప్రధానం కాదు, జీవితంలో విజయం సాధించడమే ముఖ్యం. సామాజిక, ఆర్థిక వెనుకబాటును అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రావణమాసంలో గోవింద మాల ధారణ



**స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి జూలై 26:-**

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం పండుగలకు, పూజలకు శ్రేష్టమైన మాసం శ్రావణమాస . శ్రావణమాసంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మాలను మెడలో ధరించి ఆరాధిస్తూ, ప్రాత:, సంధ్య వేళల్లో స్నానమాచరిస్తూ స్వామివారినే నిత్యం కొలుస్తూ ,ధ్యానిస్తూ 30 రోజులు వ్రతం ఉంటూ స్వామివారి కొండకు వెళ్లి స్వామిని దర్శించాలని తహతహలాడుతుంటారు. వి శ్వా వసు నామ సంవత్సరం శ్రావణమాస మొదటి శనివారం బైరెడ్డిపల్లి లో మురళీధర్ ఆచార్యుల ఆధ్వర్యంలోవెంకటేశ్వర స్వామి భక్తులు గోవింద మాలను ధరించారు.'

# బంగారుపాళ్యం మండల సింగల్ విండో చైర్మన్ గా హేమచంద్ర నాయుడు






**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 26**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం చంద్రశేఖరపురం సింగిల్ విండో పాలకవర్గ చైర్మన్ గా రెండోసారి తగ్గువారిపల్లికి పంచాయతీ కి చెందిన బెజవాడ హేమచంద్రనాయుడు శనివారం పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అధ్యక్షతన, మండల టిడిపి నాయకుల గంగాధర నెల్లూరు ఇంచార్జ్ ఎన్ పి జయప్రకాష్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి ధరణి నాయుడు, తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. డైరెక్టర్లు గా ఈచినేరిపల్లికి చెందిన టి.కె.హరిప్రసాద్, కాటప్పగారిపల్లికి చెందిన దేవయాని లు ప్రమాణ స్వీకారం చేపట్టారు.ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు మాట్లాడుతూ, సింగల్ విండో బ్యాంకు నందు రైతులకు అవసరమయ్యే యూరియాను, బ్యాంకు లోన్స్ ను, బంగారు నగలపై తక్కువ వడ్డీ కి మంజూరు చేయబడుతుందని ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు వినియోగించుకోవాలని నూతనంగా ఎన్నికైన చైర్మన్ హేమచంద్ర నాయుడు తెలిపారు.తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు మాట్లాడుతూ మాతమ్ముడు హేమచంద్ర నాయుడు పై నమ్మకం తో చంద్రశేఖరపురం సింగల్ విండో చైర్మన్ గా ఎన్నుకున్నందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,నారా లోకేష్,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే మురళి మోహన్, ఎన్ పి జయప్రకాష్ నాయుడు,ఎన్ పి ధరణి నాయుడు,ఎన్ పి విక్రమ్, జిల్లా మండల నాయకులకు పేరు పేరున అభినందనలు తెలిపారు.అనంతరం చైర్మన్ డైరెక్టర్లకు మండలం లోని టిడిపి నాయకులు కార్యకర్తలు బిజెపి, జనసేన నాయకులు లోక బ్రదర్స్ అభిమానులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల టిడిపి,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు లోక బ్రదర్స్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా రిజర్వేషన్ డే

### భారతదేశంలో మొట్టమొదటిసారిగా వెనుకబడిన వర్గాలకు (కింది కులాలకు) 50 శాతం రిజర్వేషన్ కల్పించిన మహనీయుడు చత్రపతి సాహు మహారాజ్

### బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎల్. విజయ్ కాంత్

**స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 26:**

దేశంలో మొట్టమొదటిసారిగా రిజర్వేషన్ కల్పించిన మహానుభావుడు చత్రపతి సాహు మహారాజ్ అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎల్.విజయ్ కాంత్ అన్నారు. డోర్నకల్ మండల కేంద్రంలో శనివారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ముందుగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎల్.విజయ్ కాంత్ పాల్గొని చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



అనంతరం వారు మాట్లాడుతూ భారత సామాజిక వ్యవస్థలోని అసమానతలు తొలగించాలనే దృక్పథంతో చత్రపతి సాహూ మహారాజ్,1902 జులై 26 లోనే తన కోల్హాపూర్ సంస్థానంలో వెనుకబడిన వర్గాల ఎస్సీ,ఎస్టీ,బీసీ మరియు మత మైనారిటీ ప్రజలకి 50 శాతం రిజర్వేషన్ అమలు చేసి, భారతదేశ చరిత్రలోనే తొలి సామాజిక న్యాయ పురోహి తుడుగా చత్రపతి సాహూ మహారాజ్ నిలిచారు. ఆయన నిర్ణయం బాబాసాహెబ్ అంబేడ్కర్ భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించడానికి నలభై సంవత్సరాల క్రితమే ఈ దేశంలో పేదలకు రిజర్వేషన్లు అమలు చేసిన మహనీయులు ఛత్రపతి సాహు మహరాజ్ అని అన్నారు. ఎవరి జనాభా ఎంతో,వారికి అంత వాటా అనే సామాజిక న్యాయ సూత్రాన్ని పాటిస్తూ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. ఈ రిజర్వేషన్ల వలన ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మత మైనార్టీ సమాజం నుండి వివిధ రంగాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడి ఆత్మగౌరవంతో జీవిస్తున్నాం.కానీ మనకు మన పిల్లలకు భవిష్యత్ తరాలకు రాజ్యాంగ ఫలాలు అందకుండా కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారు మనువాద శక్తులు కావున భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ ప్రజలైన మన అందరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లికొండ్రు అరుణ్, బొట్ల ప్రవీణ్,బోట్ల వినోద్,కూరాకుల మల్లేష్, పందిరి సురేష్, మనోజ్,బండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగలాపురంలో అట్టహాసంగా సుపరిపాలనలో తొలి అడుగు

### సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**నాగలాపురం - జూలై 26:**



నాగలాపురం పట్టణంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మూడవ సెగ్మెంట్ ఎంపీటీసీ ప్రేమ సెల్వకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అట్టహాసంగా సాగింది.నాగలాపురం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి గాంధీ విగ్రహం వరకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించి నూతన సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అవినీతిరహిత పాలన వలన గ్రామాలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించిన తర్వాత ప్రస్తుతం గ్రామ పంచాయతీల లో మిగులు బడ్జెట్ ఉండటం,తద్వారా అన్నీ విధాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు.తాజాగా అమలు చేసిన తల్లికి వందనం పథకం ద్వారానే ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్న అందరికీ రూ.15 వేలు చొప్పున అందించిన ఘనత నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ కే దక్కుతుందన్నారు.అలాగే ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు పంపిణీ,వృద్ధాప్య,వితంతు పెన్షన్లు 3 నుండి 4 వేలుకు పెంపుతో పాటు అన్ని రకాల పెన్షన్లను భారీగా పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. అలాగే ఆగస్టు 15 నుండి అక్కా, చెల్లెమ్మలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రూ.20 వేలు నగదును ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ఇక ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు 3 సెంట్లు ఇంటి పట్టాతో పాటు పక్కా ఇళ్లను ప్రభుత్వం నిర్మించ ఇవ్వనున్నట్లు,వీటితో పాటు రోడ్లు, వంతెనలు,స్మశానాల అభివృద్ధి చేపడుతున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నాగలాపురం మండలంలోని 19 పంచాయితీకి చెందిన మహిళా సంఘాలకు రూ.2 కోట్లు శ్రీనిధి చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు. మహిళా సాధికారిత కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాలలో మండల ప్రధాన కార్యదర్శి పార్థీబన్,వెంబక్కం సర్పంచ్ తెన్నారసు, మురళీ,ఎస్.యం.సురేష్,వెంకటేష్,వార్డ్ మెంబెర్ ఏలమలై,నాగయ్య,ప్రతి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## మానవ హక్కులను ఆశ్రయించిన క్వారీ బాధితులు



**స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి జూలై 26:-**

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం తీర్థం గడ్డూరు సమీపంలో అక్రమ క్వారి పనులను నిలుపుదల చేయడానికి సహకరించాలని కోరుతూ బైరెడ్డిపల్లి మండలం టి. గడ్డూరు సమీప గ్రామాల రైతులు శనివారం పలమనేర్ పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం, డివిజన్ కార్యదర్శి మణి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం అక్కడ జరుగుతున్న అక్రమ క్వారీ గురించి, దాన్ని నివారించడానికి చేసిన విశ్వ ప్రయత్నాలను క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డి.వి. మునిరత్నం మాట్లాడుతూ టి.గడ్డూరు గ్రామం వద్ద అక్రమంగా క్వారీ పనులు నిర్వహిస్తున్న వెంకటేష్ రెడ్డి కి రెవిన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు , పొల్యూషన్, అధికారులు కుమ్మక్కై అడ్డదారుల్లో , రైతులు అనుమతులు లేకుండా వెంకటేష్ రెడ్డి కి అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధమన్నారు. క్వారీ శబ్దాలకు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు, పంట పొలాలు తీవ్రంగా నష్టపోతాయనే విషయం ప్రభుత్వ అధికారులకు తెలియదా అని నిలదీశారు. ఇప్పటికే క్వారీ శబ్దాలకు చిన్నపిల్లలు గర్భవతులు వృద్ధులు, బాలింతలు అనేకమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని, అనేక నివాసం ఉంటున్న ఇండ్లు పగుళ్లు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. అన్ని డిపార్ట్మెంట్ అధికారులు స్వయాన క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి ప్రజాభిప్రాయం పంచాయతీ రిజర్వేషన్, రైతులు యొక్క పంట పొలాలుకు వ్యవసాయ బోర్లకు కలిగే ఇబ్బందులు, తెలుసుకోవలసింది పోయి వెంకటేష్ రెడ్డి ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి కళ్ళు మూసుకుపోయి అన్ని సక్రంగా ఉన్నాయని రిపోర్ట్ ఇవ్వడం అధికారుల యొక్క చేతకానితనానికి నిదర్శనం అన్నారు. పంటలు, ఇండ్లుతో పాటు ప్రాణాలు పోతున్నాయని అడుక్కుంటుంటే కాపాడాల్సిన ఎస్సై బాధితులను స్టేషన్ కి రప్పించి కేసులు పెడతామని బెదిరించడం సబబు కాదన్నారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఉన్న అధికారులకు నాయకులకు రైతులు మొరపెట్టుకున్న ఇంతవరకు స్పందించకపోవడం చూస్తుంటే అవినీతి, అక్రమార్కునికి గొడుగు పట్టినట్టు ఉందనే విషయం తేటతెల్లమవుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు స్పందించి వెంకటేష్ రెడ్డి కి అక్రమ క్వారీకి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దుచేసి ప్రజలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఆ ప్రాంతంలోని రైతులతో కలిసి మానవ హక్కుల సంస్థ సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల ప్రజలు సుమారు 40 మంది వరకు హాజరయ్యారు.

# గుండయ్య నీ బాగోతం.. బట్టబయలనందుకే ఎమ్మెల్యే పై కపట ప్రేమ..?

### -వ్యక్తిగత కార్యదర్శి పై ఫిర్యాదు చేస్తే.. ఎమ్మెల్యే పై పిర్యాదు చేసినట్లే కదా..?

### – ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు జయరాజ్




శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: (జూలై 26)

ఎమ్మెల్యే వి ఎం థామస్ పిఏ చంద్రశేఖర్ పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తే, అది ఎమ్మెల్యే పై చేసినట్లేనని, అంతేకాకుండా ఏమో ఎమ్మెల్యే పై ప్రేమ వలకబోసినట్లుగా... ఎమ్మెల్యే అనుచరులుగా ఉన్న, పీఏ చంద్రశేఖర తో పాటు గుణశేఖర్ యాదవ్, హరీష్ యాదవ్, శరవణ, రాందేవ్ వల్లే ఎమ్మెల్యేకు చెడ్డ పేరు వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఇటీవల సంవత్సర కాలంగా గుండయ్య చేసిన అవినీతిని గ్రహించే ఎమ్మెల్యే ప్రక్కన పెట్టడం జరిగిందని ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు జయరాజ్, టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు దశరాజ్లు గుండయ్య పై ఆరోపణలు గుప్పించారు. శుక్రవారం చిత్తూరు జిల్లా కలెక్టర్కు గుండయ్య ఎమ్మెల్యే పీఏ పై ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా నేడు గంగాధర నెల్లూరు నియోజకవర్గ%శీ% , ఎస్ఆర్ పురం మండలం లో ఉన్న ప్రెస్ క్లబ్లో ఎమ్మెల్యే అనుచర వర్గం కౌంటర్ అటాక్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్తులు కూడా పెట్టడానికే ప్రాధాన్యత ఇచ్చావు. ఎక్కడైనా, ఎప్పుడైనా ఎస్సీలను అభివృద్ధి చేయాలనుకున్నవా... గుండయ్య అంటూ ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఏ వ్యక్తి అయినా

ఎమ్మెల్యేను కలవాలన్న నా అనుమతి లేనిదే.. మాట్లాడడానికి వీలు లేదని బుకాయించావు.

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా, ఎస్ఆర్ పురం మార్కెటింగ్ చైర్మన్ జయంతి గుండయ్య వచ్చిన పదవి ఎమ్మెల్యే ఇచ్చినవి అని గ్రహించాలి.

అయ్యా గుండయ్య.. నీకు ఎస్ఆర్ పురం మండల కేంద్రంతో పాటు, రాణి పేట, తిరుపతి మహానగరంలో మూడంతస్తుల భవనం ఎక్కడిది. అది అవినీతి సంపాదన కాదా... నీ బాగోతం మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా తెలిసినవే. నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి ,సంఘమిత్ర, అంగన్వాడి పోస్టులతో పాటు, విద్యుత్ శాఖల కాంట్రాక్ట్ పోస్టులు నియామకం చేపడతానని డబ్బులు వసూలు చేయలేదా... ఇదంతా నీ అవినీతి కాదా అని ప్రశ్నించారు. నీ ఆర్థిక ఎదుగుదలకు

నియోజకవర్గ వ్యాప్తంగా గ్రావెల్ మాఫియాను... ఉపయోగించుకుని వాడుకున్నావు. నీ అవినీతిని గ్రహించిన ఎమ్మెల్యే.. ఎమ్మెల్యే అనుచరుడిగా నిన్ను తప్పించడం జరిగింది. ఆ కసితో నీకు ఎటు పాలు పోకుండా... ప్రస్తుతం ఎమ్మెల్యే చుట్టూ ఉన్న.. వారు ఉంటే నీ ఆగడాలు ఇక సాగవు అని.. ఇలాంటి డ్రామాలకు పూనుకున్నావు. 90 ఎం.ఎల్ బ్యాచ్ నీకు చేదోడు వాదోడుగా ఉంటూ కొంతమేరకు వారు సూచనలను కూడా పాటిస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నావు. అంతేకాదు ఎమ్మెల్యే పై అవినీతి బురద చల్లడమే నీ ఎత్తుగడ.మీ అవినీతి బాగోతం భరించలేక ఎమ్మెల్యే థామస్ నిన్ను దూరం చేస్తే.... నేడు మా ఎమ్మెల్యే అని అంటున్నావ్ .. నీకు ఏమైనా నీతి నిజాయితీ ఉందా. పార్టీ ప్రతిష్టను దిగజార్చే ఇలాంటి నేతను పార్టీలో కొనసాగించే అవకాశాలు లేకుండా... పార్టీ అధిష్టానం వెంటనే గుండయ్య సభ్యత్వాన్ని రద్దుచేసి.. డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు, చిన్నబ్బ రాజు లోకేష్ ,గల్ల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యాంత్రికరణ వైపు అడుగులు వేయాలి









### ఎరువులు పిచికారి డ్రోన్ ఎగురవేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

గుడిపాల స్వర్ణ సాగరం జూలై 26

వ్యవసాయంలో ఆధునీకరణ, యాంత్రీకరణ వైపు రైతులు అడుగులు వేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గుడిపాల మండలం శ్రీరంగంపల్లి పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్కేవీవై) వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా శ్రీరామ రైతు మిత్ర సంఘానికి మంజూరు చేసిన డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా డ్రోన్ ఎగరవేసి పనితీరును పరిశీలించారు. వ్యవసాయంలో కూలీల కొరత, సమయాన్ని ఆదా చేయడంలో భాగంగా ద్రవ ఎరువుల పిచికారి కోసం ఈ డ్రోన్లను వినియోగించవచ్చు రూ.9.8 లక్షల విలువైన ఈ డ్రోన్ ను ప్రభుత్వం 80 శాతం రాయితీతో అందించినట్లు ఏవో సంగీత తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కోరారు భవిష్యత్తులో యాంత్రికరణ, డ్రోన్ల వినియోగం విస్తృతంగా వినియోగించే అవకాశాలు ఉన్నాయని ఈ దిశగా రైతులు అవగాహన పెంచుకొని ముందుకెళ్లాలన్నారు

# మీ సంతోషం చూస్తుంటేనే తెలుస్తోంది కూటమి ప్రభుత్వ పాలన సుపరిపాలన అని

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్





గుడిపాల స్వర్ణ సాగరం జూలై 26

గుడిపాల మండలంలోని గ్రామస్థుల మహిళల సంతోషం చూస్తుంటేనే తెలుస్తోంది కూటమి ప్రభుత్వ పాలన నిజంగా సుపరిపాలనే అని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వ్యాఖ్యానించారు సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శనివారం గుడిపాల మండలంలోని చీలాపల్లి, మొగరాలపల్లి, పెయనపల్లి, శ్రీరంగంపల్లి, బసవపల్లి, 189కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై కరపత్రాలు పంపిణీ చేశారు. సందర్భంగా పెయనపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామస్తులు, మహిళల ఉత్సాహం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తోందన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించామని, కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు అందించడం జరిగింది. దీపం2.0 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నా... ప్రజల కోసం సంక్షేమం, అభివృద్ధి రెండింటికి సమ ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. చీలాపల్లిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల సంబంధించిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే గ్రామాల్లో సిమెంట్ రోడ్లు పూర్తి చేశామని, గోకులం షెడ్లు నిర్మించామన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, చిత్తూరు నియోజకవర్గ తెదేపా పరిశీలకులు పి.సునీల్ కుమార్ చౌదరి, సుబ్బానాయుడు, అనిల్, బాలాజీ నాయుడు, హరి, పీటర్, సింగల్ విండో చైర్మన్ ప్రతాప్ నాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు

# పరుశురామేశ్వరున్ని సేవలో సినీ నటి



ఏర్పేడు-స్వర్ణ సాగరం జులై 26

ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలో వెలసిన శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయంలో అలనాటి హీరోయిన్ నిరోష శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు కల్పించారు. దర్శనం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# స్వేచ్ఛఫౌండేషన్ వంశీ ఆధ్వర్యంలో ఆదర్శ వృధా ఆశ్రమం లో అల్పాహారం వితరణ



ఏర్పేడు- స్వర్ణ సాగరం జూలై 26

ఏర్పేడు మండలం కందాడు పంచాయతి రాచపాలెం గ్రామం లో స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వేచ్ఛ ఫౌండేషన్ వాలంటీర్స్ కీర్తి సహారంతో ఆదర్శ వృధా ఆశ్రమం లో ఉన్న వృద్ధులు లకు ఉదయం హల్ప హారం వితరణ చేయండి జరిగింది ఈ సందర్బంగా స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ మాట్లాడతు ఎవ్వరు ఆకలితో చనిపోకూడదు అనే సంకల్పం తో స్వేచ్ఛ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమం నికి శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా ఈ రోజు ఆదర్శ వృధా ఆశ్రమం లో వృద్ధులకు మానసిక రోజులకు హల్పా హారం ఏర్పాటు చేయండిజరిగింది ఈ కార్యక్రమం లో స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ యాదవ్ వాలంటీర్స్ కీర్తి పుట్టినరోజు జరుపుకుంటున్న సుధాకర్, శైలజ,రాజేష్ పాల్గొన్నారు

# ధాతృత్వం చాటిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి







### బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే బొజ్జల అభ్యర్థన మేరకు ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వం

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 26

ఇటీవల మామిడికాయల కోతకు వెళుతూ కోడూరు వద్ద లారీ బోల్తా పడి మరణించిన నలుగురు కూలీల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున స్థానిక శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి 3 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను భాధిత ముగ్గురు కుటుంబాలకు వేరు వేరుగా అందచేసి తన ధాత్రత్వాన్ని చాటారు.

# కూటమి ప్రభుత్వంతో ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం

దేవరపల్లి స్వర్ణ సాగరం



దేవరపల్లి మండలం,పల్లంట్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కూటమి ప్రభుత్వంలో ప్రతీ ఇంటికి అభివృద్ధి, సంక్షేమం అందేలా కృషి చేస్తున్నాం అని ప్రతి పథకాన్ని, ప్రభుత్వ విజయాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి అభిప్రాయాలు తెలుసుకుంటున్నామని,ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు పట్ల గోపాలపురం నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం ఆనందంగా ఉంది అని మద్దిపాటి వెంకటరాజు అన్నారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, తదితర యూనిట్,బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినీ నిర్మాత, హీరోను చెప్పుతో కొట్టిన నటి



బాలీవుడ్ నటుడు, నిర్మాత మాన్ సింగ్‌ను నటి రుచి గుజ్జర్ చెప్పుతో కొట్టింది. 'సో లాంగ్ వ్యాలీ' అనే హిందీ చిత్రాన్ని మాన్ సింగ్ దర్శత్వం వహించడంతో పాటు ఆయనే నిర్మాతగా ఉన్నారు. ఆపై ఇదే చిత్రంలో కీలక పాత్రలో నటించారు. జులై 25న చిత్ర యూనిట్‌తో కలిసి ముంబైలోని సినీపోలిస్ థియేటర్‌కు మాన్ సింగ్ వచ్చారు. ఆ సమయంలో నటి రుచి గుజ్జర్ ఆవేశంతో తనకు చెల్లించాల్సిన డబ్బు ఇవ్వాలంటూ చెప్పుతో కొట్టింది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. నిర్మాత, నటుడు మాన్ సింగ్ తనకు రూ. 25 లక్షలు బాకీ ఉన్నాడని రుచి గుజ్జర్ పేర్కొంది. ఆ డబ్బు ఇవ్వాలంటూ అతనిపై చెప్పుతో దాడి చేసింది. ఈ క్రమంలో చెప్పు దాడి నుంచి తప్పించుకునేందుకు ఆయన ప్రయత్నం చేయగా.. ఆమెను నిలువరించేందుకు చిత్ర సహ నిర్మాత కరణ్ అడ్డుపడ్డాడు. ఆ చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చున్నట్లు చిత్రీకరించబడిని కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించింది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. చాలా కాలంగా తనకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకుండా తనను ఇబ్బంది పెడుతున్నాడని మాన్ సింగ్‌పై పోలీసులకు రుచి గుజ్జర్ ఫిర్యాదు చేసింది. మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా చేయాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. నటి రుచి గుజ్జర్ ప్రధానంగా మోడలింగ్, మ్యూజిక్ వీడియోల ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు పొందింది. కొన్ని ప్రైవేట్ వీడియో సాంగ్స్‌లో నటించిన ఆమెకు పాపులారిటీ వచ్చింది. 2023 మిస్ హర్యానాగా నిలిచిన ఈ బ్యూటీ ఈ ఏడాది మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సందడి చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోతో కూడిన నెక్లెస్ ధరించి అందరినీ ఆకర్షించే ప్రయత్నం చేసింది.




# 'ఖైదీ 2' తర్వాత రజినీ సర్‌తో మరో సినిమా చేస్తాను : లోకేష్ కనగరాజ్

తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు. 'కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. "కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు" అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.



# రిలీజ్‌కి ముందే రికార్డులు క్రియేట్ చేస్తున్న కింగ్‌డమ్.. 24 గంటలు కాకముందే

రౌడీ హీరో విజయ్ దేవరకొండని వరుస ఫ్లాపులు పలకరిస్తున్నా కూడా ఆయన క్రేజ్ తగ్గడం లేదు. విజయ్ దేవరకొండ సినిమా రిలీజ్ అవుతుంది అంటే ఫ్యాన్స్ ఆ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. తాజాగా విజయ్ హీరోగా 'కింగ్‌డమ్' అనే చిత్రం రూపొందింది.. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించాడే. ఈ చిత్రం జూలై 31న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్ కార్యక్రమాలని వేగవంతం చేసింది. ఇప్పటికే కింగ్‌డమ్ బాయ్స్ అంటూ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో పాటు విజయ్ దేవరకొండ, సందీప్ రెడ్డి వంగా కలిసి ఒక పాడ్ కాస్ట్‌ని విడుదల చేయగా, అది అందరిని అలరించింది. మరోవైపు నేడు తిరుపతిలో ట్రైలర్ లాంచ్ వేడుక ప్లాన్ చేశారు. ఇక ప్రీ రిలీజ్ వేడుకని హైదరాబాద్‌లో జూలై 28న నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. మేకర్స్ సినిమాపై మంచి హైప్ తెస్తున్నారు. జూలై 30న యుఎస్‌లో ప్రీమియర్ షోలు జరగనుండగా, బుకింగ్స్ ఓపెన్ చేసిన 24 గంటల్లోనే పదివేల టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ విషయాన్ని చిత్రబృందమే అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ పోస్టర్ కూడా విడుదల చేసింది. కింగ్‌డమ్ క్రేజ్ చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. హిందీలో 'సామ్రాజ్య' అనే టైటిల్‌తో ఈ చిత్రం విడుదల కానుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు %ఖ/ూ% సర్టిఫికెట్ ఇచ్చింది. మూవీ చూసిన బోర్డు సభ్యులు "సినిమా అదిరిపోయిందంటూ" ప్రశంసలు కురిపించారట. విజయ్ దేవరకొండ %-% గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ యాక్షన్ డ్రామా ఈ ఏడాది టాలీవుడ్‌లో మరో బ్లాక్‌బస్టర్‌గా నిలవబోతోందని అభిమానులు నమ్మకంగా ఎదురుచూస్తున్నారు. కాగా, విజయ్ గతంలో 'ఫ్యామిలీ మ్యాన్' తరహా పాత్రలు చేయగా, ఇప్పుడు కొంత గ్యాప్ తీసుకుని, మళ్లీ యాక్షన్ ఫుల్ అవతార్‌లో 'కింగ్‌డమ్' తో స్క్రీన్‌పై సందడి చేయబోతున్నాడు. 'మళ్ళీ రావా', 'జెర్సీ' లాంటి క్లాసిక్స్ రూపొందించిన గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాను ఎవరు ఊహించని విధంగా యాక్షన్ ఎంటర్టైనర్ గా తీర్చిదిద్దారు.



# వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్‌గా మారిన మాళవిక

మాళవిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాళవిక మోహనన్ 7 ఆగస్టు 1992న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి యుకె మోహనన్ బాలీవుడ్ చిత్రాలకు ప్రసిద్ధ సినిమాటోగ్రాఫర్. తల్లి వీణా మోహనన్. ఆమె ప్రస్తుతం తన స్వస్థలమైన కేరళ బియ్యూర్‌లో తన కుటుంబంతో నివసిస్తుంది. మాళవిక మోహనన్ హీరోయిన్ గా రాణిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 2013 సంవత్సరంలో "బట్టం బోలే" చిత్రంతో మలయాళ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన పెట్టా చిత్రంలో నటించి తమిళ అభిమానుల దృష్టిని ఆకర్షించిన నటి మాళవిక మోహనన్. ఆ తర్వాత నటుడు విజయ్ సరసన లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో మాస్టర్ సినిమాలో నటించి అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. రీసెంట్ గా దర్శకుడు బి. రంజిత్ దర్శకత్వంలో విక్రమ్ నటించిన "తంగళన్"లో మాళవిక మోహనన్ కీలక పాత్ర పోషించింది. మాళవిక ఈ సినిమాలో డిఫరెంట్ క్యారెక్టర్ చేసి మెప్పించింది. ఇక ఇప్పుడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ సినిమాతో ఈ అమ్మడు టాలీవుడ్ కు పరిచయం కానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈ బ్యూటీ రాణిస్తుందేమో చూడాలి. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ ల మారింది. వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ అవతార్ లో సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# మిరాయ్ ఫస్ట్ సింగిల్ వచ్చేసింది.. వైబ్ ఉంది బేబీ




హనుమాన్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత తేజ సజ్జ నటిస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రితికా నాయక్ హీరోయిన్. సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 8 భాషల్లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ని విడుదల చేశారు మేకర్స్. 'వైబ్ ఉంది బేబీ' అంటూ సాగే ఈ పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ అందించగా, అర్మాన్ మాలిక్ ఆలపించారు. తేజ సజ్జా అదిరిపోయే స్టెప్పులేసి ఆకట్టుకున్నాడు.